సంపుటి : 1 ఏప్రియల్ 2010 సంచిక : 8 Price-Rs. 20/-

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA



దైవజనులు శాంతవర్ధన్ దంపతుల 38వ వివాహ వార్షికోత్సవం ఫిబ్రవరి 7 విల్లద్దాయి చర్చిలో ఘనంగా జరిగింది



దైవజనులు శాంతవర్ధన్ గారి కుటుంబ సభ్యులు

## ఖమ్మంజిల్లా మధిర పట్టణంలో జరిగిన శుభసందేశ, స్వస్థత అద్భుత మహాసభల దృశ్యమాలిక



దైవ సందేశాన్నందిస్తున్న దైవజనులు డా॥ M.S. శాంతవర్ధన్



వేదికపై ప్రముఖులు దైవజనులు డా॥ శాంతవర్ధన్‌గారు ముఖ్య అతిథి చీఫ్‌విప్ భట్టి విక్రమార్క్‌గారు సభల కన్వీనర్ శ్రీ షాలిగారు తదితరులు



Kids of Christ

అనాథ శరణాలయ బిడ్డల నృత్య ప్రదర్శన



శ్రీ షాలి, డా॥ జేకే గారిచే ఆహ్వానం, దైవజనుల ఆశీస్సులు



Chief-Whip భట్టి విక్రమార్క్‌గారిచే దైవజనులు శాంతవర్ధన్‌గారికి ప్రశంసలు



దైవజనులు శాంతవర్ధన్‌గారిచే విశేష అతిథికి ప్రార్థనాశీస్సులు



మహాసభలకు హాజరైన విస్తారమైన జనప్రవాహం

దైవజనులు శాంతవర్ధన్ గారిచే ప్రార్థనారాధన






దైవిక స్వస్థతలు




ప్రత్యేక ప్రార్థనలు




పాస్టర్లు - శ్రీమతి భారతి బుజ్జిబాబు






పాస్టర్ దేవసహాయ్ మాథ్యూస్ దంపతులచే దైవజనులు శాంతవర్ధన్ గారికి సన్మానం



రెవ. బాలరాజు గారిచే దైవజనులకు సన్మానం



భయంకరమైన వర్షాలలో తడుస్తూ కూడా ప్రజలు దైవజనులు శాంతవర్ధన్ గారిచ్చిన దైవసందేశాలు విని వారితో ప్రార్థనలు చేయించుకున్నారు








వర్షధారలలో తడుస్తూ ప్రత్యేక ప్రార్థనలకు వచ్చిన ప్రజలు






పిల్లలు తడుస్తూ కూడా ప్రార్థనలకు వచ్చినారు



విస్తారమైన వర్షాలు



ప్రధాన వేదిక

# పరిశుద్ధాత్మ ప్రభంజనం



# డా॥ పాల్ దినకరన్‌గారి కుటుంబం దైవజనులు బిషప్ డా॥ శాంతవర్ధన్‌గారి కుటుంబాన్ని సందర్శించి ప్రార్థించారు



పరామర్శ



దైవజనునికి ప్రార్థనలు



ప్రార్థనలు

దైవజనులు శాంతవర్ధన్‌గారికి ఆప్తులు ప్రియమిత్రులైన
శ్రీ డా॥ D.G.S. దినకరన్ గారి స్మృత్యర్థం డా॥ శాంతవర్ధన్‌గారు సిద్ధపరచిన
Songs C.D & V.C.D. లు పాల్ దినకరన్‌గారి కుటుంబానికి బహూకరించడమైనది





అభినందన



శాంతవర్ధన్‌గారి కుటుంబ సభ్యులతో పాల్ దినకరన్‌గారి కుటుంబసభ్యులు

అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు: 0863-2354536, Cell : 9848113886

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| | | | |
|---|---|---|---|
| ప్రతి సోమవారం ఉదయం గం. 6-30 ని.లకు శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం ఉదయం గం. 6-30 ని.లకు ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 8-30 ని.ల వరకు రక్షణ T.V. ఛానెల్ | ప్రతి శనివారం రాత్రి సువార్తవాణి T.V. ఛానెల్లో |

Regd. No.: GTR/58/2009-2011
RNI. No : APTEL/2008/26593

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA.

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.

# అద్భుతఘడియ

Volume-8, April 2010


Chief adviser




అడ్రస్ :

**అద్భుతఘడియ**

**మాస పత్రిక**

**పోస్ట్‌బాక్స్ -306**

**హేనా మేన్షన్స్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా


సంవత్సర చందా రూ. 200/-లు.
విడిప్రతి రూ. 20/-లు



## సంపాదకీయ శుభసందేశం

**ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామములో పాఠకులందరికి హృదయపూర్వక వందనంలు.**

గతసంచికలో నేను తీవ్రంగా జబ్బుపడి రెండు కిడ్నీలు fail అయి మరణపడకమీద వున్న మా తండ్రి దైవజనులు, అంతర్జాతీయ సువార్తికులు డా॥ శాంతవర్ధన్‌గారి ఆరోగ్యం కొరకు ప్రార్థించమని మిమ్ములను అర్థించియుంటిని. దేవుడు ప్రార్థనలను విన్నాడు. శాంతవర్ధన్‌గారు అత్యాశ్చర్యంగా కోలుకొని తిరిగి పరిచర్యను ప్రారంభించారు. వైద్యులే ఆశ్చర్యపోవునట్లుగా ఆయన రెండు కిడ్నీలు కూడా తిరిగి పనిచేస్తున్నాయ్. ఇది కేవలం యేసయ్య మహిమ కార్యమే గానీ మరొకటి కాదు. సమస్త మహిమ, ఘనత, ప్రభావాలను దేవునికే చెల్లించుచూ ప్రార్థించిన వేలాదిమందికి మా హృదయపూర్వకమైన కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. మీ విజ్ఞాపన ప్రార్థనలను బట్టి దేవుడు యోబును రెట్టింపుగా దీవించినట్లు మీపై కూడా రెట్టింపు దీవెనలు కుమ్మరించాలని ప్రభుని వేడుకుంటున్నాం. ప్రతీరోజు దైవజనులు శాంతవర్ధన్‌గారికొచ్చే దాదాపు 300 టెలిఫోన్ కాల్స్‌ను వారే ప్రార్థించి సమాధాన మివ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తారు. అందును బట్టే రాత్రింబగళ్ళు వారి టెలిఫోన్ ప్రజలకెప్పుడు అందుబాటులోనే వుండేది. అయితే ఇక కొన్ని నిర్ణీత సమయాల్లోనే వారితో వ్యక్తిగత ప్రార్థనలు చేయించడానికి పరిమితి విధించడం తప్పనిసరి అవుతోంది. దయచేసి అర్థం చేసుకోండి. ప్రతి వుదయం 8 నుండి 10 గంటల వరకు, ప్రతి రాత్రి 8 నుండి 10 గంటల వరకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి వారితో ప్రార్థన చేయించుకోవచ్చు.

'అద్భుతఘడియ' T.V. కార్యక్రమాలపట్ల, మన పత్రికపట్ల, మనపట్ల మీరు చూపుతున్న అభిమానానికి మేము దేవున్ని ఎంతగానో స్తుతిస్తున్నాం. మీరు చేస్తున్న ప్రార్థనలు, మీరు పంపుతున్న కానుకలను బట్టి Good News Messengers పరిచర్యల నిమిత్తం మీకు వందనాలు. Good News Messengers పరిచర్యల నిమిత్తం Hyderabad, Guntur, Vijayawada నగరాల్లో దేవుడు స్థలం అనుగ్రహించునట్లు మన పాఠకులు పట్టుదలతో ప్రార్థించమనవి. Good News Messengers 12 రకాల పరిచర్యల నిమిత్తం, ప్రధానంగా T.V. పరిచర్య, అనాథబిడ్డల సంరక్షణ, మహాసభల నిర్వాహణ నిమిత్తం ప్రార్థించమనవి. దైవజనులు డా॥ శాంతవర్ధన్‌గారిని దేవుడింకా బలపర్చి విస్తారంగా వాడుకొనునట్లు మీరు మీ అనుదిన ప్రార్థనల్లో వారిని గుర్తు చేసుకోవాలని మిమ్మల్ని అర్థిస్తున్నాం.

దేవుడు మిమ్మును దీవించును గాక!

ఇట్లు - మీ ఎడిటర్ , **షాలి**

**అత్యవసర ప్రార్థనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886**

**మీ జీవితానికి అవసరమైన అద్భుతం జరిగితీరాలంటే కనీసం 7 సార్లైనా క్రింది కూడికలకు క్రమంగా వచ్చి దైవాశీస్సులు పొందండి**

**GUNTUR** **స్థలం : గుంటూరు కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో**

**సమయం : ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు**

**ప్రతినెల 2వ శనివారం రాత్రంతా సంపూర్ణ రాత్రి ప్రార్థనారాధన**

**రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ఏప్రియల్ 10 (మళ్లీ మే 8 రాత్రి)**

ఏ భేదమును లేక అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానం

**VIJAYAWADA** **అద్భుతఘడియ మహిమాన్విత మహాసభ** **ఏప్రియల్ 17 (మళ్లీ మే 15 సాయంత్రం)**

**స్థలం : విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో (హోటల్ ఐలాపురి వెనుక)**

**సమయం : ప్రతినెల మూడవ శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు**

**వివరాలకు ; డా॥ జేకి 9849819094, 9848113886**

**ముఖ్య గమనిక** పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.

ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10145262311**

గుంటూరు S.B.I. నగరంపాలెం బ్రాంచి నంబర్ **4104** అకౌంట్ హోల్డర్ **M.S. శాంతవర్ధన్**

గమనిక : Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత డబ్బు ఎందుకు మాకు పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.

## ప్రభువునందు మృతులు ధన్యులు

ఆనందబాబు, గుంటూరు.

గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. - ఎడిటర్.

## 2010 మార్చి - బైబిల్ క్విజ్ సమాధానాలు

(1) నిర్గమ 37:1 (2) మార్కు 10:14 (3) దాని 6 :2,16 (4) II రాజులు 21:9 (5) మత్తయి 17:27 (6) సంఖ్యా 17:8 (7) న్యాయాధి 11:39 (8) II సమూ 21:20 (9) ఆది 10:9 (10) II సమూ 2:18

**విజేతలు :** విజేతలు లేరు

## 2010 ఏప్రియల్ - బైబిల్ క్విజ్ ప్రశ్నలు

(**1**) ఉరుములు శత్రువుల నెల్ల వురికింపజేసెనెపుడు? (**2**) నరులు తను చంపకుండా ఒక్క గుర్తు పొందెనెవరు? (**3**) కాన్పుడిగిన పిదప కనిన కాంతలెవరు ? (**4**) దేవునితో నడిచిన నరులెవరు? (**5**) చెడ్డపనులలో భర్తలకు తోడ్పడిన భార్యలెవరు? (**6**) రాజానుగ్రహం పొందిన అవిటి కుమారులెవరు? (**7**)మందిరానికి వెలుపల చంపబడ్డ మహిళ ఎవరు? (**8**) గుండె మార్పిడి దండిగ జరుగును ఎక్కడ? (**9**) బైబిల్‌లోని బాటనిస్టు, జువాలజిస్టు ఎవరు? (**10**) విశ్వాసం వినుట వలన ఎవరు ఏమి చేయిస్తారు?

మీ సమాధాన పత్రాలు ఏప్రియల్ 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు-522 004. ఇండియా.

## వధువు కావలెను

1. M.Sc. (Org. Che) చదివిన విశ్వాసియైన OC యువకునికి రక్షింపబడి అదే కులానికి చెందిన ప్రార్థనా పరురాలైన 24 సం॥ లోపు వయసు గలిగిన , డిగ్రీ చదివిన వధువు కావలెను (MVK-CRL).

## వరుడు కావలెను

1. 10వ తరగతి పాసైన పద్మశాలికులానికి చెందిన క్రైస్తవ విశ్వాసికి (వయసు 22 సం॥లు ఎత్తు 4'9") సేవలో వున్న వరుదు కావలెను. (VIJ-KAR)
2. భక్తిగల రిటైర్డ్ జిల్లా మెడికల్ ఆఫీసర్ కుమార్తె, B.E. ఎలక్ట్రానిక్స్ చదివి Bangalore I.B.M. లో పనిచేస్తున్న 26 సం॥ల యువతికి తగిన వరుడు కావలెను. నెలజీతం 25 వేల రూపాయల ఎత్తు 5'2" ఛామన ఛాయ (CHANDRA - GNT).

## మీరు దీవించబడి, లక్షలాదిమందికి ఆశీర్వాదకారకులుగా వుండేమార్గాలు

★ రూ. 10 వేలు పంపివొక అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని sponsor చేయండి. మీ కుటుంబం ఫోటో పంపితే అది కూడా కార్యక్రమంలో చూపడం జరుగుతుంది.

దీనివలన మీరు, మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు దైవాశీస్సులు పొందడమే కాకుండా ఈ T.V. కార్యక్రమాల ద్వారా రక్షింపబడి, ఉజ్జీవింపబడే లక్షలాది మందికి మీరు ఆశీర్వాద కారకులుగా వుంటారు.

★ మన అద్భుతఘడియ young partners plan (యువతా పథకం) లో మీ బిడ్డలను చేర్చి పరిచర్య నిమిత్తం 2 వేల రూపాయలను (రెండు కంతులలో సైతం కట్టవచ్చు) పంపి మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. ఆ బిడ్డల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పుట్టినతేది, చదువు యితర వివరాలు మాకు వ్రాసి పంపండి.

★ Good News Messengers వారి House of Hope అనాధశరణాలయంలోని వొక బిడ్డను నెల, నెలా రూ. 600/- లు పంపడం ద్వారా పోషించండి.

★ అనంతపూర్ జిల్లా లేపాక్షివద్దగల కంచిక సముద్రం వద్ద నిరుపేద విధవరాలు యిచ్చిన స్థలంలో ఎల్షద్దాయ్ చర్చి భవన నిర్మాణం కై విస్తారమైన కానుకలు పంపండి. దేవుడు మీకు ఇల్లు కట్టిస్తాడు.

★ అద్భుతఘడియ T.V. క్లబ్ మెంబర్లుగా చేరి నెల నెలా రూ.100/-లు, రూ.200/-లు, రూ.500/-లు, ..... యిలా దేవుడు మిమ్మును ఆశీర్వదించి ప్రేరేపించిన కొలది పంపి సేవకు సహకరించి దైవాశీస్సులు పొందండి.

Good News Messengers వారి 12 రకాల పరిచర్యలకై మీ బ్యాంకు డ్రాఫ్టులు Good News Messengers పేరుమీద క్రింది అడ్రస్‌కు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, **222,** కన్నావారితోట **4**వ లైన్, గుంటూరు **- 522 004.**



# దేవుడు నా భర్తను 3వ సారి బ్రతికించారు

**- శ్రీమతి నిర్మలా శాంతవర్ధన్**

నా భర్త డా॥ శాంతవర్ధన్‌గారికి ఫిబ్రవరి నెల All Night Prayer రోజు అకస్మాత్తుగా అస్వస్థత సంభవించింది. దాదాపు 24 గంటలు ప్రతిరోజు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పరిచర్యలో వుంటూ పలుదేశాలు, దూర, దూరప్రాంతాలు పయనించి పరిచర్య చేసే మా ఆయన మూత్రపిండాలు (Kidneys) అకస్మాత్తుగా పనిచేయడం మానేసాయి. అయినా Hospital కు రానని ఆయన భీష్మించుకొని కూర్చున్నప్పుడు యింటికే వైద్యులు వచ్చి చికిత్స చేసినా ప్రయోజనం లేకపోవడంతో Guntur లోని ఒక ప్రవేటు Hospital లో చేర్చడం జరిగింది. అక్కడ కూడా Semi-Comatic Conditions లో వారేమ్మాట్లాడుతున్నారో అర్ధంకాని స్థితిలో వారిని Ambulance లో Hyderabad Global Hospital కు తరలించడం జరిగింది.

నాకు, నా పిల్లలకు వారు చనిపోతారని ఎంతమాత్రం అనిపించలేదు. ఎందుకంటే 2005లో వారి గుండె 9 ని॥ ఆగిపోయినప్పుడు ప్రభువు వారిని సజీవం చేసి లేపి నీకు దీర్ఘాయుషునిస్తున్నానని ప్రకటించాడు. కానీ యిప్పుడు Kidneys రెండు fail అయిపోవడంతో Urine స్థంభించిపోయి కడుపులో శ్వాసకోశాల్లో, కాళ్ళుచేతుల్లో, మొఖంలో నీరు నిండిపోయి బహు ప్రమాదస్థితిలో వారు పడిపోయారు. మొత్తం 15 సార్లు dialysis చేసినప్పటికి కూడా వారిలో మార్పులేదు Kidneys పనిచేయడంలేదు. 4 రోజులు మూత్రం ఒక చుక్క కూడా రాలేదు.

దాంతో వైద్యులు కడుపులో రంధ్రం చేసి ఒక tube ద్వారా మూత్రం బయటికొచ్చే ఏర్పాటు చేస్తామని జీవితాంతం ప్రతిరోజు కడుపుకమర్చబడి బయటి సంచిలోనికి వచ్చే మూత్రాన్ని శుద్ధి చేసుకుంటూ బ్రతకాలని చెప్పారు. అలా చేయడానికి వారు సిద్ధపడిపోయారు కూడా. అది వేస్తే వారు దూర దూర ప్రాంతాలకు సభలకు ఎలా వెళ్ళగలరు? నేనెంతో దుఃఖముతో ప్రభుని సన్నిధిలో రాత్రింబగళ్ళు కంటి మీద కునుకు లేకుండా ప్రభుని సన్నిధిలో గోజాడుతూ ప్రార్థించాను. కానీ Chief Doctor Naik గారు మాత్రం మిగిలిన వైద్యులను వారించి 3,4 రోజులు కనిపెడ్తామని చెప్పి శాంతవర్ధన్‌గారితో ఎంతో ప్రేమతో మీరు మీ శిష్యులకు ఎన్ని కష్టాల్లో వున్నా Be Positive అని చెప్తారు కదా! అలాగే మీరు కూడా Positive గా వుండండి అని చెప్పారు.

ఒకరాత్రి నేను బహు తీవ్రంగా ప్రార్థిస్తున్నప్పుడు ప్రభువు నాకొక 'రేమా' వాగ్దాన వాక్కును యెషయా 49: 19-20 వచనాల నుండి దయచేశాడు. దాని సారాంశం. నేను ఎడారులలో నదులను పారజేస్తానని. ఒక్క చుక్క మూత్రం కూడా రాని గడ్డు పరిస్థితుల్లో ఈ వాగ్దానం నన్నెంతగానో ఆశ్చర్యపరిచింది. వెంటనే ప్రభువిచ్చిన ఈ రేమా వాక్కును గూర్చి అమెరికాలో వున్న మా కూతురు మెర్లిన్ మమతా స్లైవెస్కీతో పంచుకొని ఇద్దరం కలిసి ఫోన్లోనే ఏకీభవించి ప్రార్థించాం (మత్తయి 18:18-19). తర్వాత మెలకువ లోనికి వచ్చిన నా భర్తతో ఈ విషయం చెప్పి మేము కూడా ఏకీభవించి ప్రార్థించగానే, ఆ ఉదయానికల్లా బహు విచిత్రంగా, పూర్తిగా ఫెయిలైపోయిన శాంతవర్ధన్‌గారి రెండు కిడ్నీలు తిరిగి ఆశ్చర్యకరంగా పనిచేయడం మొదలుపెట్టి ఒకేరోజు దాదాపు 2 లీటర్ల మూత్రం బయటికొచ్చింది. ఇది వొక గొప్ప దేవుడు చేసిన Miracle అదేరీతిగా ప్రతిరోజు ఆ వారమంతా దాదాపు 2 లీటర్ల మూత్రం బయటికొచ్చింది. అదేరీతిగా ప్రతిరోజు ఆ వారమంతా దాదాపు 2 లీటర్ల మూత్రం బయటికి రావడం వలన లోపల వూపిరిపితిత్తుల్లో, ఇతర అవయవాల్లో పేరుకుపోయిన విషతుల్యమైన నీళ్లు దేవుని మహా కృపచేత బయటికినెట్టి వేయబడ్డాయి. నా భర్త నీ రీతిగా దేవుడు అత్యద్భుతంగా 3వ మారు మరణం నుండి తప్పించాడు. యెహోవాకు అసాధ్యమైంది ఏది కూడా లేదు. నీవు ఆయనను, ఆయన వాక్యాన్ని నమ్మాలి అంతే. (ఆది 8:14) ఆయన సర్వ శరీరులకు దేవుడు, ఆత్మలకే కాదు. చెడిపోయిన అవయవాలు తీసివేసి నూతన అవయవాలు అమర్చగల దేవుడు (యిర్మి 32:27). మనం కేవలం పరిశుద్ధాత్మ చేత నింపబడి వోడింపబడిన శత్రువైన సాతానుకు భయపడకుండా వాన్ని ఆత్మ పూర్ణులై ఎదిరించాలి. ఈ రీతిగా మనం భయపడకుండా దేవున్ని నమ్మితే దేవుని మహిమను చూడగలం. నమ్మువారికి సమస్తం సాధ్యమే (యోహాను 11:40) (మార్కు 9:23). మా ఎల్షద్దాయ్ సంఘ సభ్యులు ఇంకా వేలాదిమంది అద్భుతఘడియ T.V. కార్యక్రమ వీక్షకులు, పత్రికాపాఠకులు నా భర్త, అంతర్జాతీయ సువార్తికులు శాంతవర్ధన్‌గారి ఆరోగ్యం నిమిత్తం ప్రపంచవ్యాప్తంగా ప్రార్థించారు. ఈ మహాద్భుతానికై నేను ప్రభుని స్తుతిస్తూ ప్రార్థించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. దేవుడు మిమ్మును దీవించును గాక!

## అభివందనాలు

డా॥ శాంతవర్ధన్‌గారు Global Hospitalలో వున్నప్పుడు అనేకమంది ప్రముఖులు, ఇతరులు వారిని దర్శించి వారు త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు, ఆంధ్రప్రదేశ్ Land కమీషనర్ శ్రీ దాసరి కడ్మియల్‌గారు IAS, ఆంధ్రప్రదేశ్ Education Board Asst. Director Sri Sudhakar గారు IAS, Sc. Rly. Chief Meterial Officer Sri P. Ratna Raju Garu IRTS, Sri Vijayakumar మాజీ Commericial taxes commisioner, Divisional Engs. Ele. Sri Anand Garu, Asst. Police Comitioner శ్రీ ఆంజనేయులుగారు, తాహసీల్దార్ శ్రీ ఆల్‌ఫ్రెడ్, శ్రీ కృప, శ్రీ లూయిస్, డా॥ వర్మగారు, లెక్చరర్ Kenady గారు ఇంకా అనేకమంది Pastors, Welwishers లెక్కలేనంతమంది దైవజనులు శాంతవర్ధన్‌గార్ని దర్శించారు. Global Hospital ఉద్యోగిని అయిన శ్రీమతి Emima గారి (A.C. College లో శాంతవర్ధన్‌గారి ఒకప్పటి Student) సేవలు, సహకారం మరువలేనివి. Dr. Naik గారి, Dr. Dhana Raju గారి ప్రోత్సాహం మరువలేనివి. దేవుడు వీరిని వారి కుటుంబాన్ని దీవించును గాక!

దైవజనులు శాంతవర్ధన్‌గారి కొరకు ప్రార్థించిన వేలాదిమందికి శాంతవర్ధన్‌గారు, వారి కుటుంబం మరియు Good News Messengers అందరూ వందనములు, అభివందనాలు అర్పిస్తున్నారు. మిమ్మల్నందరినీ ప్రభువు దీవించాలని ప్రార్థిస్తున్నాం (హెబ్రి 6:10).

# సత్యసాక్ష్యాలు

## దైవజనులు శాంతవర్ధన్‌గారు ప్రార్థించినప్పుడు యేసుప్రభువు తమకు చేసిన అద్భుతాలను గూర్చి ప్రజలిచ్చిన సాక్ష్యాలు

### 1. ఉద్యోగ దీవెన

మీరు ప్రార్థించగా దేవుడు అద్భుతంగా మా పెద్ద కుమారుడు ప్రవీణ్ ప్రకాష్‌కు ఉద్యోగమిచ్చాడు. ఇప్పుడు మా బాబు జీతం 9 వేలరూపాయలు నెలకు, అందులో నుండి దశమభాగం 9 వందల రూపాయలను మీరు పోషిస్తున్న అనాధబిడ్డల సేవ నిమిత్తం పంపిస్తున్నాం.

– శ్రీమతి కళావతి ఆశీర్వాదం, కరీంనగర్.

### 2. భర్తకు స్వస్థత – మారుమనసు

నా భర్త కొకసారి రెండు కాళ్ళకు నీరు వచ్చి బొబ్బలొచ్చాయి. ఆయనకు 35 సం॥రాల నుండి Sugar వుంది. ఉదయం ఆస్పత్రికి వెళ్ళేముందు నేను శాంతవర్ధన్‌గారికి ఫోన్ చేసినప్పుడు ఆయన మద్రాసులో వున్నారు. ప్రార్థన చేసి ఈ వ్యాధి మీ భర్త రాధాకృష్ణగారి మారుమనసు నిమిత్తం వచ్చిందని చెప్పారు. దేవుడాశ్చర్యకరంగా ఆయన్ని ముట్టి కాళ్ళకు ఆపరేషన్ జరుగకుండానే బాగు చేశాడు. ఈ రీతిగా కాళ్ళు స్వస్థత కలిగిన తర్వాత నా భర్తలో మారుమనసు కలిగింది. యేసయ్య నన్ను బాగుచేశాడని స్తుతులు చెల్లించాడు. తర్వాత కొద్ది కాలానికి ప్రభువు నందు నిద్రించాడు. అయితే ఎన్నటెన్నిటికి మారడని తలపోసిన నా భర్తలో కలిగిన మారుమనసు, ఆయన నరక మార్గం నుండి జీవంలోనికి ప్రవేశించిన విధానం అత్యద్భుతమైనది. దేవాదిదేవుడైన యేసయ్యకే స్తుతి, ఘనత, మహిమలు. మా గ్రామానికి శాంతవర్ధన్‌గారే వచ్చి జ్ఞాపకార్థ కూడిక జరిగించారు. మా కుటుంబంలో ప్రతి ఒక్కరి నిమిత్తం నిత్యం బలంగా ప్రార్థించి, ఆదరించి సహాయపడే దైవజనులు శాంతవర్ధన్‌గారిని దేవుడు మాలాంటి లక్షలాదిమంది కోసం ప్రార్థించడానికి నిండు ఆయురారోగ్యాలతో దీవించాలని దేవుని ప్రార్థిస్తున్నాం. – శ్రీమతి మరియమ్మ, హైద్రాబాద్.

### 3. సంతాన దీవెన

మాకు పెళ్ళై 7 సం॥రాలైనా సంతానం కలుగలేదు. శాంతవర్ధన్‌గారు పంపిస్తున్న ఉచిత A.L.S. Course పుస్తకాలు చదివి, T.V. లో వచ్చే వారి దైవసందేశాలు విని, యేసుప్రభువుని రక్షకునిగా అంగీకరించి చిత్తూరు జిల్లా నుండి వెళ్ళి గుంటూరులోని శాంతవర్ధన్‌అయ్యగారి వద్ద బాప్తీస్మం పొందాం. అయ్యగారు ప్రార్థించి ఏడేండ్లు సంతానంలేని మాకు యేసయ్య ఒక కొడుకును అనుగ్రహిస్తున్నాడని చెప్పారు. ఆశ్చర్యకరంగా దేవుడు మాకు కుమారున్ని అనుగ్రహించాడు. మేము మా బిడ్డకు శాంతవర్ధన్ అని పేరు పెట్టుకున్నాం. ఒకప్పుడు మేము అన్యులము. – శ్రీమతి ఎస్తేరు, యాకోబు, తూర్పు కండ్రిగ, చిత్తూరు జిల్లా.

### 4. సుఖప్రసవ దీవెన

మేము మా పెద్ద కుమార్తె డెలివరి గురించి మీకు తెలియపరచినాము. మా కుమార్తె కొరకు మీరు ప్రార్థించి వున్నారు. దేవుని కృపను బట్టి, మీ ప్రార్థన సహాయమున వలన దేవుడు నా కుమార్తెకు సుఖమైన కానుపు ఇచ్చాడు. మంచిగ డెలివరి అయ్యింది. చక్కని కుమారుని దేవుడు ఇచ్చాడు. తల్లి బిడ్డ కూడా క్షేమముగా వున్నారు. దేవునికే మహిమ. ప్రార్థించిన మీకు వందనాలు. – శ్రీమతి సజీవ దేవిడ్, చిత్రకొండ.

### 5. కోర్టు కేసులో విజయం

మీరు మా బాబు కోసం ప్రార్థన చేశారు. మీ ప్రార్థన వలన మాకు అనుకూలముగా కోర్టు తీర్పు వచ్చింది. అందుకు దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన మీకు వందనాలు తెలుపు చున్నాము. – శ్రీ అంతయ్య, విజయవాడ.

### 6. గర్భ దీవెన

మా అత్తగారు, మా వారు నేను pregnent అవ్వాలని చాలా సార్లు చాలా Hospitals కు తీసుకెళ్ళారు. అయినప్పటికి కాలేదు. ఒక రోజు శాంతవర్ధన్‌గారికి కాల్ చేశాం. విషయం చెప్పి ప్రార్థన చేయించుకున్నాము. ఆ నెలలోనే నేను గర్భవతిని అయినాను. దేవునికే సమస్త మహిమ కలుగును గాక! మా కోసం ప్రార్థించిన శాంతవర్ధన్‌గారికి వందనములు. – శ్రీమతి సోనినీజర్, సూరత్ (గుజరాత్).

### 7. అద్భుత స్వస్థత

“నమ్ముట నీవలన అయితే నమ్మువానికి సమస్తం సాధ్యమే”, నాతండ్రి నా ఏసు, నా రక్షకుడు సజీవుడైన దేవుడు సుత్తులకు పాత్రుడు స్తోత్రార్హుడు. నా యేసు రాజాధిరాజా తండ్రి నీకు శతకోటి వందనాలు. స్తోత్రాలు చెల్లించుచున్నాను.

దేవా! నా భర్తకి Brain Tumer Operation 13-1-10 న ఉదయం 8-30 ని॥ నుండి సాయంత్రం 4 గంటల వరకూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో జరిగింది. అయితే నేను 13-1-10 న ఉదయం 9 గంటలకు బ్రదర్ శాంతవర్ధన్‌గారికి కాల్ చేసి బ్రదర్

నాభర్తకి Brain Tumer Operation ఈరోజు ఉదయం NIMS Operation Theatre లో జరుగుచున్నది. ఆయన Operation Success అవ్వాలని Prayer చేయండి. సాయంత్రం 4గంటల వరకు Surgery జరుగబోతోంది. ఇది Major Operation Brother అని నేను Prayer చేయమని Request చేసాను.

అయితే Brother గారు ఫోన్లో ప్రార్థించి అమ్మా! ఏసు నామంలో Operation Success అవుతుంది. నీవు గుంటూరుకు వచ్చి ఎల్షద్దాయ్ చర్చిలో సాక్ష్యం చెప్పి ప్రభు ఏసుని మహిమని ఘనపరచాలని కనీసం ముందు నాకు లెటర్ వ్రాసి Operation Success ను గూర్చి తెలియపరచాలని చెప్పారు.

అయిదే దేవుడు మహా అద్భుత కార్యం చేశారు. 13-1-2010 సాయంత్రం 4 గంటలకి Operation Success అని మాకు డాక్టర్స్ Information ఇచ్చారు.

అలాగే 15-1-10 afternoon నా భర్తకి తెలివి వచ్చినది. ఆయన జ్ఞాపకశక్తిని ఆశీర్వదించి ప్రభువు తిరిగి మెరుగైన జ్ఞాపకశక్తిని యిచ్చారు. నా భర్త నా cell కి call చేసి Iam safe, Operation Success అని, Praise the Lord all mighty Jesus అని Message ఇచ్చారు.

Brother నేను నా భర్తకు నడవగల శక్తిని ప్రభుఏసు యిచ్చినపుడు ఆయన ప్రయాణం చేయవచ్చునని Doctors చెప్పినపుడు మీ గుంటూరు ఎల్షద్దాయ్ చర్చికి వచ్చి సాక్ష్యం చెప్పి ప్రభు ఏసు మహిమని పర్సనల్‌గా తెలియజేసి ఘనపరుస్తాం. అంతవరకు ఈ లెటర్ ద్వారా ప్రభు ఏసు సర్వోన్నతుడు సజీవుడు అయిన దేవుడు. నమ్మువారికి ఆయన ప్రతి క్షణం తోడుగా వుంటాడని అలాగే మీ వంటి దైవజనులు భారభరిత Prayers ద్వారా మాకు తోడుగా వుండి ఎంతో శక్తిని, ధైర్యాన్ని ఇస్తాదని ఏసు నామంలో నేను సాక్ష్యం చెప్పుచున్నాను. దేవునికే మహిమ. మీకు నా వందనాలు. - శ్రీమతి థియోఫిలస్, వైజాగ్.

## 8. మరణకరమైన డెంగ్యూ ఫీవర్ నుండి స్వస్థత

ఆగష్టులో నా చెల్లి కుమారుడు జీవన్ 25 సం॥, భర్త దానియేల్ ఇద్దరూ డెంగ్యూ ఫీవర్‌తో హైదరాబాద్‌లో ఒక పెద్ద హాస్పిటల్‌లో జాయిన్ అయి, మరణ ఘడియల వరకు వెళ్లిపోయారు. అదే టైమ్‌లో నేను మీకు ఫోన్ చేసి ప్రార్థన కోరాను. మీరు చిన్న ప్రార్థన చేసి Ok వారికి బాగవుతుంది అన్నారు. అద్భుతంగా Miracle జరిగింది. Doctors మేము వారి పరిస్థితి చెప్పలేము అన్న Condition నుండి యిద్దరూ కూడా క్షేమంగా యింటికి తిరిగి వచ్చారు. ఇదంతా మీ ప్రార్థనా శక్తి మరియు దయామయుడైన యేసయ్య కృప వలన ఈ అద్భుతాన్ని మేము రుచి చూడగలిగినందుకు మేము ఎంతగానో దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుకుంటున్నాను. నేను, నా family మీ అద్భుత ఘడియ పాఠకులం. -శ్రీమతి యన్. సుజాత, వైజాగ్.

## 9. పరీక్షల్లో విజయం

మా తమ్ముడు 10th Class పాస్ కావాలని మీతో ప్రార్థన చేయించాను. కానీ అతడు పరీక్షలు బాగా వ్రాయలేదు. అతడు fail అవుతాడని మేము, అతడు కూడా నమ్మాము. అయితే ఆశ్చర్యకరంగా, మీ ప్రార్థనా బలాన్ని బట్టి వాడు 10th Class పరీక్షలు పాసయ్యాడు.- శ్రీ మోహన్, తణుకు.

## 10. ఉద్యోగదీవెన - సంతాన దీవెన

మా అల్లుడు శ్రీనివాస్‌కు మాస్టరు ఉద్యోగం వచ్చియున్నది. మీ ప్రార్థన వల్ల మంచి మేలు జరిగింది. మా అమ్మాయి విజయకు ముందు పాప (పావని ప్రియ) పుట్టినది. మరల గర్భవతి అయినందున తమ ప్రార్థనలో అబ్బాయి జన్మించేటట్లు ప్రార్థించవలసిందిగా కోరుచున్నాం.- శ్రీ నాగేశ్వరరావు, రామచంద్రాపురం.

## 11. అద్భుతంగా వీసా దీవెన

మీరు చేస్తున్న అద్భుతమైన సువార్త పరిచర్యను బట్టి దేవున్ని స్తుతిస్తున్నాం. మేము ఎంతగానో దీవించబడ్డాం. మీ ప్రార్థనలన్నింటిని బట్టి వందనాలు. కేవలం దేవుని కృప మరియు మీ ప్రార్థనలను బట్టియే మేము దీవించబడుతున్నాం. దేవుడు ఇంకా మీ పరిచర్యను దీవించి ఆశీర్వదించునుగాక! దేవుని మహా కృపను బట్టి నా సహోదరుని వీసా తిరిగి 2 1/2 సం॥ పొడిగించబడింది. అలాగే వుద్యోగ కాలం కూడా పొడిగించబడింది. దేవునికే మహిమ. నేను మీ పరిచర్య కొరకు 4వేల రూ॥ పంపుచున్నాను. దేవునికే వందనాలు. - శ్రీ G.E. విజయ్‌కుమార్, హైదరాబాద్

## 12. నర్సింగ్ పరీక్షల్లో అత్యధిక విజయం

రిక్షా కార్మికునిగా పనిచేస్తున్న మా తండ్రిగారు అకస్మాత్తుగా చనిపోయిన తర్వాత శాంతవర్ధన్‌గారే నన్ను, నా చెల్లిని, తమ్ముళ్ళను పోషిస్తూ కాపాడ్తూ చదివిస్తూ వచ్చారు. వారే నన్ను నర్సింగ్‌లో చేర్పించారు. ఒక్క సారిగా తెలుగు మీడియం నుండి ఇంగ్లీషు మీడియంలోకి పోగానే వుక్కిరిబిక్కిరై పోయాను. అయితే శాంతవర్ధన్‌గారు ప్రార్థించి ధైర్యం చెప్పారు. అమ్మగారు కూడా నా కొరకు ఎంతో ప్రార్థించారు. వారి ప్రార్థనల ఫలితంగా నేను Staff Nurse Course పరీక్షలను Distiction లో 80 శాతం మార్కులతో పాసయ్యాను. నా వివాహం కూడా వారి ప్రార్థనల ద్వారా దేవుని కృప వలన జరిగింది. మాలాంటి అనాధబిడ్డల నెంతో మందిని పోషించి, చదివిస్తూ ప్రేమతో ప్రభుని యందు పెంచుతున్న డా॥ శాంతవర్ధన్‌దంపతులను ప్రభువు విస్తారంగా దీవించాలని నేను అనుదినం ప్రార్థిస్తుంటాను. - శ్రీమతి వల్లి పద్మ, గుంటూరు.

# శుభసందేశ పరిచర్య వివరాలు

## ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో శుభసందేశ స్వస్థత అద్భుత మహాసభలు

2010 జనవరిలో ఖమ్మం జిల్లా మధిరకు వచ్చి శుభసందేశ మహాసభలను జరిగించాలని రెవ. బాలరాజు గారు డా॥ శాంతవర్ధన్‌గారిని వారి బృందమును ఆహ్వానించారు.

పాస్టర్ దోసపాటి క్రిష్టారావ్‌గారి ఆధ్వర్యంలో శుభసందేశ స్వస్థత మహా సభలకు ఘనంగా ఏర్పాట్లు చేయబడ్డాయ్. వేలాదిమంది ప్రజలు ఈ సభలకు చుట్టుప్రక్కల గ్రామాలన్నిటి నుండి హాజరయ్యారు.

డా॥ M.S. శాంతవర్ధన్‌గారి దైవసందేశాలు, ఉదయకాలం వారు చేసిన లోతైన Bible Studies, వారి ప్రార్థనలు పరిశుద్ధాత్మ ప్రభంజనాన్ని, లోతైన ఆత్మీయ అసంభవాలను ప్రజలకు కలగజేశాయ్.

అంతర్జాతీయ యువ సంగీత దర్శకులు డా॥ జేకి గారి ఆధ్వర్యంలో ఎల్షద్దాయ్ గాయని వినోలియా హరిబాబు, శ్రీ శ్యాం కృపాకర్ సుమధుర క్రైస్తవ గీతాలను ఆలపించి వీక్షకులను పుర్రూతలూపి ఉజ్జీవింపచేశారు. వేలాదిమంది ఈ సభలలో రక్షింపబడ్డారు.

## ఛీఫ్‌విఫ్ భట్టి విక్రమార్క ప్రశంసలు

సభలలో మన House of Hope అనాథబిడ్డల ప్రదర్శన అనేకులను ఆకట్టుకొంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గవర్నమెంట్ ఛీఫ్‌విఫ్ శ్రీ భట్టి విక్రమార్కుగారు వారిని ఎంతగానో ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా సువార్తను ప్రకటిస్తున్న డా॥ శాంతవర్ధన్‌గారు ఎంతో అభినందనీయులని యేసుక్రీస్తు వారి బోధలు ప్రపంచానికే మార్గదర్శకమని మిత్రుడు అంబేద్కర్ ప్రత్యేకంగా ఆహ్వానించడంతో తనకు ఈ విశేష సభలో పాల్గొనే భాగ్యం లభ్యమైందని అందుకని దేవునికి వందనాలు చెల్లిస్తూ సభల కన్వీనర్ శ్రీ షాలి (షాలేం విక్రాంత్‌వర్ధన్) కి యితర కార్యకర్తలకు తన కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని తెలిపి వచ్చిన వేలాది మంది భక్తులకు శుభాకాంక్షల నందచేశారు. సభల కన్వీనర్ షాలిగారు ఛీఫ్‌విఫ్ గారికి శాలువ కప్పి సన్మానించారు.

## వర్షధారలతో తడియుచు ప్రజలు వాక్యము విన్నారు.

చిత్రాతిచిత్రమైన రీతిలో జనవరి నెలలో మధిరలో ఈ సభల సమయంలో విస్తారమైన వర్షాలు కురవడం సభలను భగ్నం చేయడానికి సాతానుడు పన్నిన పన్నాగమే అని దైవజనులు శాంతవర్ధన్‌గారికి ప్రభువు బయల్పరచారు. ఏ రోజు కారోజు వర్షాన్ని బంధిస్తూ ముందుకు సాగడమైంది. అయితే చివరి రోజు ఉదయం దైవజనులు శాంతవర్ధన్‌గారు ఈ సాయంత్రం వర్షం నిమిత్తం మీరే ప్రార్థించాలి. నేను ప్రార్థించను అన్నారు.

ఎందుకంటే ఆ రోజు ఉదయం దైవజనునికి ఆత్మలో ఈ వాక్యం ప్రత్యక్షమైంది.

"…. జనులందరు దేవుని మందిరపు వీధిలో కూర్చొని గొప్ప వర్షాల చేత తడియుచు ఆ సంగతిని గూర్చి తలంచుట వలన వణకుచుండిరి" (ఎజ్రా 10:9).

అదేరీతిగా దైవజనులు శాంతవర్ధన్‌గారు ట్రావలర్స్ బంగళా నుండి సభాస్థలికి రాకముందే విపరీతమైన వర్షాలు ఎడతెరపిలేకుండా వచ్చి షామియాన ఇతర సామాగ్రిని పూర్తిగా ముంచెత్తగా ప్రజలు వాహనాలలో పరుగులు తీయాల్సివచ్చింది.

షాలి, జేకి, విజ్జి, జాన్సన్, నరేష్, రమేష్ మొదలైన యవ్వనస్తులు కూలుచున్న షామియానాలను, తడుస్తున్న విలువైన ఆడియో, వీడియో పరికరాలు సంగీత వాయిద్యాలను కాపాడ్తూ శాంతవర్ధన్‌గారికి ఫోన్‌చేసి ఈరోజు సభ రద్దు కావాల్సిందేనా అని అడుగగా దైవజనులు శాంతవర్ధన్‌గారు ఈ రోజు సభ తప్పక జరిగితీర్తుందని దృఢంగా సెలవిచ్చి ఆత్మచేత నింపబడి సభాస్థలికి రాగానే వర్షం నిలిచి పోయింది. ప్రజలు బురదలోనే దైవజనుని వాక్యం వినడానికి ఆసక్తిగా తిరిగి మైక్ పిలుపందుకొని పరుగెత్తిరాగా "ప్రభువా వాక్యం నిమిత్తం ప్రజలింతగా తృష్ణగొన్నారు. నా సందేశం అయిపోయే వరకు వొక వర్షపు చినుకుకూడా పడకుండా చేయ్" అని శాంతవర్ధన్‌గారు ప్రార్థించి ఆత్మలో మేఘాలకాజ్ఞాపించి దాదాపు గంటన్నర సేపు నిరాటంకంగా వాక్యాన్ని అందించారు. అయితే ప్రజలందరూ దైవజనుడు తమకు వ్యక్తిగతంగా ప్రార్థించాలని కోరడంతో తిరిగి భయంకరమైన వర్షం ప్రారంభమైనా ప్రజలు లెక్కచేయక గొప్ప వర్షంలో తడుస్తూ కూడా దైవజనులు శాంతవర్ధన్‌గారితో అర్ధరాత్రి 1 గంటవరకు ప్రార్థనలు చేయించుకున్నారు.

వారం రోజులు ముందుగానే సభల ప్రకటన నిమిత్తం పంపబడిన మన ALS బృందానికి శ్రీమతి కమలాభాయమ్మగారు, శ్రీమతి లతాజయకర్ మొదలైనవారు చాలా సహాయపడి బస, భోజనవసతులు కల్పించారు. RTC యూనియన్ లీడర్ శ్రీ అంబేద్కర్‌గారు యితరులు శాంతవర్ధన్‌గారి బృందానికి చక్కని విందు భోజనాలు చేసి మంచి ఆతిథ్యమిచ్చారు. పాస్టర్ దోసపాటి దంపతులు, రెవ. బాలరాజుగారు దైవజనులు బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్‌గారిని సన్మానించారు. ఈ సభలను బట్టి సమస్త ఘనతా మహిమా ప్రభావం మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా పరలోక తండ్రికే ఆత్మ ద్వారా అర్పిస్తున్నారు Good News Messengers. –ఈశ్వర్, మా విలేఖరి.



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

# శక్తిచేతకాదు బలము చేతకాదు

"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." – జెకర్యా *4:7.*

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

### అమెరికాలోని ఫిజి కుటుంబాలు

అమెరికా దేశం అనేది ప్రపంచంలో వున్న అన్ని జాతులు, సంస్కృతుల సమైక్య రూపు అని కూడా ఒక రీతిగా చెప్పొచ్చు. దాదాపుగా ప్రపంచంలోని ప్రతి జాతి, మత, కుల, తెగ, సంస్కృతి వర్గానికి చెందిన ప్రజలు ఇక్కడ కన్పిస్తారు. America is a melting pot. అమెరికా నిజంగానే అత్యద్భుతదేశం. ఒకరీతిగా భూతల స్వర్గం. ఇంకొకరీతిగా పతన ప్రపంచం. మనిషి వ్యక్తిగత స్వేచ్ఛ నిమిత్తం, ప్రజాస్వామ్యం నిమిత్తం, అగ్రులు చాచే దేశాల్లో అమెరికా దేశం అగ్రగణ్యమైంది. అయితే అక్కడి పెట్టుబడి దారి విధానం, వారి World Police పాత్ర ఎంతైనా ఆక్షేపించదగినవే.

నాకొక డాక్టర్ మిత్రుడుండేవాడు. అతడు ఇండియాలో డాక్టరైనప్పటికీ అమెరికాలో డాక్టర్‌గా పనిచేయటానికి కావల్సిన అర్హత పరీక్షలు పాస్‌కాలేకపోయాడు. కనీసం అక్కడ మేల్ నర్స్ ఉద్యోగం చేయడానికి ట్రైనింగ్‌లో చేరి దాన్ని సగంలోనే వదిలేశాడు. కేవలం ప్రవచనాల గాలి పీడిస్తూ, భ్రమలలో బ్రతికేవాడు. కష్టపడి పనిచేసే తత్త్వం అతనికి లేదు. లోకంలోని దారిద్ర్యమంతా అతనిలోనే గూడుకట్టుకొన్నట్లుండేది. అయితే అతడు చాలా సజ్జనుడు, ఉత్తముడు నేనెప్పుడు కాలిఫోర్నియా రాష్ట్రానికి వెళ్ళినా రాత్రింబగళ్ళు నన్ను తన కార్లో తిప్పుతూ ఎంతో సహాయం చేసేవాడు. అతడు అమెరికా పౌరసత్వాన్ని కూడా స్వీకరించాడు. అయినా అదతనికి పెద్ద ప్రయోజనం చేకూర్చినట్లులేదు.

అతడు నన్ను కాలిఫోర్నియా రాష్ట్రంలో ప్రార్థన చేయించటానికని ఒక గృహానికి తీసుకొని వెళ్ళాడు. అక్కడ ఫిజి దేశస్థులు ఆ ప్రాంతంలో మెండు. నేను వెళ్ళిన గృహస్థులు ఫిజి దేశస్థులే. భారతదేశం నుండి వందలాది సం॥రాల క్రితం ఫిజి దేశానికి వలసపోయి అక్కడే స్థిరపడిపోయి ఫిజిదేశస్థులైపోయారు. కాబట్టి వారి వేషభాషలు, వంటవార్పులు, మన భారతదేశానికి సంబంధించినట్లే కనబడతాయి చాలావరకు. కేవలం చిన్న ప్రార్థన చేయించి వాళ్ళేదైనా నాకు గిఫ్ట్ యిస్తే యిప్పించి తిరిగి తన గదికి తీసుకెళ్ళడానికి నా డాక్టర్ స్నేహితుడు నాతోపాటు వచ్చాడు. నేను ప్రార్థన చేసిన తర్వాత ఆ గృహయజమానురాలు ప్రిస్కిల్లా అకస్మాత్తుగా "మీరు కొన్ని రోజులు మా యింట్లో వుండి మా కుటుంబాలన్నిటి మధ్య సేవ చేయాలని బలమైన ఆకాంక్ష నా హృదయంలో కలుగుతుంది. దయచేసి శాంతవర్ధన్‌గారు కాదనకండి. ఆత్మ నన్ను నడిపించడం ద్వారా నేనిలా అర్థిస్తున్నాను" అంది ధృఢంగా . నాకు చాలా ఆశ్చర్యమైంది. వొక్కక్షణం మనసులోనే ప్రార్థించాను."ప్రభువా, ఈమె అగిడినట్లు నన్ను ఇక్కడ వుండమంటావా లేదా? అని". దానికి సమాధానంగా ఆత్మతండ్రి "అసలు నేనేగదా నీవిక్కడుండాలని నిన్నిక్కడకు తీసుకొనివచ్చింది. మళ్ళీ నన్నడుగుతావెందుకు? వుండిపో అన్నాడు. నా స్నేహితుడు ఏదో స్టోర్‌లో పనిచేసేవాడనుకుంటాను. అలా నన్ను ఆ యింట్లో వదిలి తనకు టైం అయ్యిందని తను Job కు వెళ్ళిపోయాడు.

అది నిజంగానే దైవచిత్తానుసారమైన నడుపుదల అని తర్వాత గ్రహించాను. వారి కుటుంబాలలో అద్భుతాలు జరిగించడానికై దేవుడు తన ప్రతినిధిగా, నన్నక్కడికి పంపాడని గ్రహించాను. నేటికి వారితో సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. ప్రిస్కిల్లా, ప్రిస్కిల్లా భర్త Phillip వారింట్లో ఆ రాత్రి చిన్న మీటింగ్‌లా ఏర్పాటుచేసి తమ కుటుంబాల వారందరిని పిలిచింది. ఆ కుటుంబాల వారందరూ కలిస్తే ఫిజి చర్చి ఏర్పడుతుంది. నేను వాక్యం చెప్పిన తర్వాత ప్రతి ఒక్కరు ఇంకా ఇంకా వాక్యం చెప్పాలని పట్టుపట్టారు. చివరికి వండిన భోజన పదార్థాలు చల్లారిపోతాయని లేవక తప్పింది కాదు. అక్కడికక్కడ నన్ను భాగాలేసినట్లు వారు పంచుకున్నారు. ఒకరు మా యింట్లో యిన్ని రోజులు, ఇంకొకరు మా యింట్లో యిన్నిరోజులు వుండాలని లిష్టు తయారుచేయడం ప్రారంభించారు. ఆ లిష్టు ప్రకారమైతే 3నెలలు నేను వారి దగ్గరే గడిపేయాల్సివుంటుంది. కానీ నేను అమెరికా వెళ్ళిన ప్రతిసారి కనీసం 10 రాష్ట్రాల్లో అయినా పరిచర్య చేయకుండా వెనక్కి తిరిగిరాను. అందుకే అందరి ఇళ్ళలో వుండాల్సిన సమయాన్ని కత్తెరేసి బాగా తగ్గించేశాను. మొత్తం 10 రోజులు మాత్రమే అక్కడ వుండగలనని తెగేసి చెప్పాను. ముందు వారింట్లో అందరికంటే పెద్దది, వారికి పెద్దదిక్కైన డోరతి యింట్లో నన్నుంచారు. ఇల్లు చాలా పెద్దది, బాగుంటుంది కాబట్టి అక్కడే వుండిపొమ్మని నన్ను కోరారు. రోజూవచ్చి వొక్కొక్కరింటికి గృహ కూడికకు తీసుకెళ్తామని చెప్పారు. నిజంగా అది చిన్న రాజభవనం అంత యిల్లూ, భార్యభర్తలు, వారి కూతురు మాత్రమే ఆ యింట్లో వుండేవారు. అందరూ పగలంతా వుద్యోగాలకు వెళ్ళి వచ్చి ప్రతి సాయంత్రం ఎవరోఒకరి యింట్లో ఖచ్చితంగా మీటింగ్ ఏర్పాటు చేసేవారు. పగలంతా యింట్లో ఎవరు లేకుండా బిక్కు బిక్కుమంటూ నేనొక్కడ్నే గడపాల్సి వచ్చేది. డోరతి వాళ్ళింట్లో పెద్ద స్విమ్మింగ్‌పూల్ కూడా వుండేది. రకరకాల పూలమొక్కలు, పక్షులుండేవి. ఆ గృహస్థుల కుమార్తె కాంతి ఉద్యోగం చేస్తూనే చదువుకుంటోంది. ఎంతో

శ్రమపడి, కష్టపడి పనినుండి వచ్చింతర్వాత సాయంత్రం ఈత దుస్తులు వేసుకొని చేపలా రివ్వున ఈతకొలనిలోనికి దూకి దాదాపు గంటసేపు ఈదుతూ గడిపి రిఫ్రెష్ అయ్యేది. తర్వాత తన హోమ్‌వర్క్ చేసుకోవడం ప్రారంభించేది. ఒకరోజు “మీ obecity (ఊబకాయం) అంతాపోతుంది ఈతకొద్దే' అంకుల్ రండి! మీకు ఈత నేర్పిస్తాను ఎందుకంటే మీ obecity తగ్గడానికిదే best way. ఖచ్చితంగా ఈత మాత్రమే వొకరిని సన్నగా మార్చి చలాకీగా వుంచగలదు” అని కాంతి ఆశచూపించింది. వాళ్లు అందరూ అలాగే అన్నారు. నేను లోబడి పోయాను. నాకు పెళ్లైనప్పుడు నేను రివటలా బహు సన్నగా వుండేవాన్ని. మళ్లీ అలా కావాలని నా ఆశ. ఆ ఆశే నన్ను కూడా నీళ్ళలోనికి దించింది.

“నీళ్ళంటే నాకు చచ్చేంత భయం. నేను దిగను మొర్రో అని మొత్తుకొన్నా వాళ్లు వినలేదు” కాంతి వాళ్ళ అమ్మ కూడా 'ఈలోకంలో మనం ప్రతీ విద్య నేర్చుకొని వుండాలి పాస్టర్‌గారూ! అది ఎప్పటికైనా మనకి వుపయోగపడ్తుంది. తప్పకుండా ఈత నేర్చుకోండి' అని ప్రోత్సహించేది. కాంతి నాకు మొట్టమొదట ఈత పాఠం నేర్పటం ప్రారంభించింది. అమెరికాలో నేను చూసినంతమట్టుకు చిన్నపిల్లలు సైతం ధృడకాయులు. ఒక్కొక్కరు చిన్న సైజు పర్వతాల్లా వుంటారు. అలా వున్నా వారెలా అంత చలాకీగా నడుస్తూ పనిచేసుకోగల్గుతున్నారా అని ఆశ్చర్యపడిపోతుండేవాన్ని. 16 ఏండ్ల కాంతి కూడా భారీ శరీరం. ముఖం చూసి చిన్న వయసే అని గ్రహించవచ్చు. తాను నాకు మొదటి పాఠం చెప్పింది. పాస్టర్‌గారూ మానవ శరీరంలో 70% నీరే వుంటుంది. కాబట్టి మనం నీళ్ళలోనికి వెళ్ళినప్పుడు సహజంగానే తేలిపోతాం. భయపడనక్కరలేదు. అంది. ఈతకొలనులో మునిగి చాలా సేపు విన్యాసాలు చేసే శక్తి ఆ బిడ్డకుంది. అలా చాలా వుద్భోధలు చేసి నన్ను వాళ్ళ యింట్లోని సిమ్మింగ్‌ఫుల్ లోనికి దించింది. అంతే ముందు చేతులాడిస్తూ వెనుక కాళ్ళాడించమంటోంది. కానీ నేనుమునిగిపోసాగాను. ముక్కులో, నోట్లో నీళ్ళు పోయినాయి. వెంటనే కాంతి నా జుట్టు పట్టుకొని బయటి గట్టు వరకు లాక్కుంటూ వచ్చి పగలబడి నవ్వసాగింది. అందరూ నవ్వుతూ వుండగా కాంతి “మీకీ రోజు నేర్పుతున్న 2వ పాఠం ఎవరైనా నీళ్ళలో మునిగిపోతుంటే వారి కాళ్ళనో, చేతినో పట్టుకొని బయటికి ఈడ్చుకొని రావటానికి ప్రయత్నించకూడదు. ఎప్పుడూ వాళ్ల జుట్టుపట్టుకొని బయటకు లాక్కురావాలి. మునిగిపోతున్న వారు మిమ్ములను పట్టుకోకూడదు. అలా అనుమతించనట్లయితే వాళ్ళుకూడా మిమ్ములను పట్టుకొని నీళ్ళలోనికి జారిపోతారు. అప్పుడు యిద్దరికి ప్రమాదమే” అని చెప్పింది కాంతి. “మళ్లీ try చేయమని బ్రతిమలాడారు నన్ను. 'మీరు ఉట్టినే చాలా భయపడ్డారు” అంటూ సముదాయించారు.

'కాంతీ! నేను మూడవ పాఠం కూడా నేర్చుకున్నాను' అన్నాను. 'అదేంటి పాస్టర్‌గారు' అని అడిగింది. 'నా జీవిత కాలంలో ఇక ఎన్నడు నీళ్ళజోలికి పోకూడదు' అని అన్నాను. అందరూ పగలబడి నవ్వారు. ఈ సంఘటనతో వొక పాస్టర్ గాకాకుండా వారింట్లో వొక కుటుంబ సభ్యునిగా మారిపోయాను నేను. దేవునికి స్తోత్రం. హల్లెలూయా! ఆ రాత్రే కాంతికి సువార్త నందించాను. ఆ బిడ్డ ప్రభువుని అంగీకరించి బాప్తీస్మం కూడా పొందింది. ఇక ఆ కుటుంబాలలో సంతోషానికి మితిలేకుండా పోయింది. కాంతి వారి కుటుంబంలో ఒక్కొక్కర్ని గూర్చి సవివరంగా వివరించి వారికోసం ప్రార్థన చేయమని కోరేది.

'అమెరికా సంస్కృతిలో ఒకరికి boyfriend లేకున్నా girl friend లేకున్నా దాన్ని చాలా నీచంగా భావిస్తారు. కానీ dating అనేది అక్కడ సర్వసాధారణం'. ఇండియాలో అలా వుండదట కదా! మా యింటికి సంవత్సరానికి 2,3 సార్లు కేరళా నుండి ఇమ్మానుయేల్ అనే పాస్టర్ వస్తారు. ఆయన చెప్పాడు' అని డోరతి అంది. నిజమే! అని తలవూపాను. అందరిలోకి పెద్దక్కయ్య డోరతి ఆమె చెల్లెలు ప్రిస్కిల్లా, చివరి సహోదరి డెయిసి, తమ్మునిపేరు రాజ్, ఇంకొక తమ్ముడు దత్తుకు తీసుకొనబడ్డాడు. ఈ కుటుంబాలను ఆత్మీయంగా నడిపించడంలో డోరతి ఎంతటి ప్రధాన భాధ్యత వహిస్తుందో ఆ కుటుంబాలన్నిటి ఆర్థిక ఔనత్యానికి పాటుపడుతున్న వాడు ఆమె తమ్ముడు రాజ్. వారికి టీనేజ్‌లో వున్న యిద్దరు కొడుకులు, కూతురు వున్నారు. అతని భార్య రీనా చక్కగా, తెల్లగా బొద్దుగా అందంగా వుంటే, రాజ్ దృఢంగా నల్లగా, ఒక (రఫియన్) మాదిరి వుండేవాడు. రాజ్ ఎప్పుడూ యింట్లో తప్పతాగి పడి వుంటాడు. అతడొక General Store ను కూడా నడిపిస్తున్నాడు. యింట్లో దాదాపు ఎవ్వరితో మాట్లాడడు. అతని వృద్ధులైన తల్లిదండ్రులు పూర్తిగా నిష్టాగరిష్టులైన విగ్రహారాధికులు. రాజ్ కుటుంబంతో పాటు వారుంటున్నారు. అలాగే వారి చిన్న చెల్లి డెయిజీ కూడా వారితోనే వుంటూ, వుద్యోగం చేసుకుంటు వుంది. ఆమెకు పోలియో. ఒక కాలు పోలియో కాలు. అయితే అలాగే కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళేది. చాలా ఉత్తమురాలు. ఆ యింటి యజమాని రాజ్ ఎప్పుడూ తప్పతాగి ఎప్పుడు పులిలా వుండటంలో ఎవరూ కూడా ఆయనతో, ఆయన భార్య సైతం ఆయనతో మాట్లాడానికి, సాహసించేవారు కాదు. అసలు కారణం నాకు కాంతి చెప్పింది. రాజ్ ఫిజి దేశంలో వున్నప్పుడు పెద్ద Restarent నడుపుతూ లక్షలాది రూ॥ సంపాదించేవాడు. బహుశా ధనికుడై నందును బట్టి రాజ్ రంగూ, రూపు ఏమి పట్టించుకోకుండా రీనా తల్లిదండ్రులు రీనాను రాజ్‌కిచ్చి వివాహం చేశారు. రీనా కూడా రెస్టారెంట్‌లో పనివారిని అజమాయిషి చేస్తూ తిరిగేది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, కుమారులు కలిగాక, ఆచిన్న కుమార్తె ఇంకా తల్లి కౌగిట్లో పాలు త్రాగుతుండగనే ఎలా ప్రలోభపెట్టబడిందో ఏమో గానీ ఆ హోటల్ కొచ్చే వొక వ్యక్తితో భర్తను, చిన్న బిడ్డలను అందర్ని వదిలిలేసి లేచిపోయింది. ఆ చిన్న పిల్ల తల్లిపాల కొరకు, గుక్క తిరక్కుండా ఏడుస్తుంటే చూస్తున్న వారి గుండెలు బద్దలై పోయాయి. రాజ్ హృదయం ఆ రోజే ముక్కలు ముక్కలై పోయింది. జరిగిన సంగతి ప్రజలందరికి తెలిసిపోయింది. అతడామెకేమి తక్కువ చేయకుండా సౌందర్యవతి అని భార్యను ఎంతో ప్రేమించినందుకు ఆమె యిచ్చిన ప్రతిఫలమది. గొప్ప ద్రోహకార్యం జరిగిపోయింది అంతే. రాజ్ రాత్రికి రాత్రే రెస్టారెంట్‌ను మూసివేశాడు. ఆస్తిపాస్తులన్నీ చాలా

చౌకగా అమ్మివేశాడు. కొన్ని వదిలేసుకున్నాడు. గుండెమంటలు చల్లారని స్థితిలో వృద్ధులైన తల్లిదండ్రులను, ముగ్గురు చంటి బిడ్డలను తీసుకొని విమానమెక్కి అమెరికాకు వెళ్ళిపోయాడు. తర్వాత నెమ్మదిగా తన సహోదరీలను అమెరికాకు పిలిపించుకున్నాడు.

తన జీవితాన్ని అమెరికాలో అతి దీన స్థితిలో ప్రారంభించి స్వంతంగా జనరల్‌స్టోర్ నడిపించుకునే స్థాయికి ఎదిగాడు. అంతేకాకుండా Imports and Exports Licence తీసుకొని ఫిజిదేశంలో తయారయ్యే 'కావా' పానియాన్ని, ఫిజిదేశాన్నుండి అమెరికా దేశానికి సరఫరా చేయడం ప్రారంభించాడు. 'కావా' అంటే మన గోవాలో దొరికే 'ఫేని' అనే పానియం లాంటిది. అది ఒక చిరు మత్తు కలిగించే, వుల్లాసపరిచే షాంపెయిన్ లాంటి పానీయం.

చాలామంది బాహ్య సౌందర్యాన్ని చూసి మోసపోతుంటారు. అందుకే బైబిల్లో 'అందం మోసకరం. సౌందర్యం వ్యర్థం' అని స్పష్టంగా వ్రాయబడింది (సామె31:30). చక్కని రూపు కలిగిన వివేకములేని స్త్రీ పందిముక్కున వున్న బంగారు కమ్మీ లాంటిది (సామె11:22). చక్కని సౌందర్యం కలిగి అపవిత్రత హృదయం కలిగిన స్త్రీ దుర్గంధం కొట్టే బహు సుందరమైన పుష్పం లాంటిదే అని నా అభిప్రాయం.

ఇండియా దేశంలో కూడా నాకొచ్చే ప్రార్థనా విజ్ఞప్తులలో ఈ కోవకు చెందినవి కూడా అధికం. గల్ఫ్ దేశంలో వొంటరిగా రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేస్తూ ఇండియాలో వున్న భార్య బిడ్డలకని లక్షలు లక్షలు పంపుతున్న ఒక ఇంజనీర్ ఇక సంపాదించింది చాలు ఇక యింటికి వెళ్ళి అక్కడ కాలక్షేపానికి ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ భార్య పిల్లలతో హాయిగా వుందామనుకొని, అక్కడ వుద్యోగం మానేసి ఇండియాకు తిరిగి వచ్చిన అతడు షాక్‌కు గురయ్యాడు. భార్య ప్రవర్తన అనుమానాస్పదంగా తోచింది. 3 రోజుల తర్వాత భర్తను, ముగ్గురు పిల్లలను వదలి భర్త తెచ్చిన డబ్బును తీసుకొని ఇంకొకనితో పారిపోయింది. అతడు గుండెలవిసేలా ఎంతో ఏడ్చి విలపించాడు. చాలామంది అర్థరాత్రి నిద్రపట్టక టెలివిజన్ ఆన్ చేయగానే మన 'అద్భుతఘడియ' కార్యక్రమం వస్తే చూసి నాకు ఫోన్‌చేసి తమ గుండెలను విప్పి మాట్లాడ్తుంటారు. అదేరీతిగా అతడు ఆ అర్థరాత్రి నాకు ఫోన్ చేసి తన హృదయ ఘోష అంతటిని వినిపించి బహుగా ఏడ్చి రోదించాడు.

అయ్యా! శాంతవర్ధన్‌గారూ! మీరు ప్రార్థన చేస్తే నా భార్య తిరిగి వస్తుంది. దయచేసి ప్రార్థించండయ్యా! అని అడిగి వేడుకొన్నాడు. నేనాశ్చర్యపోయి 'యింతచేసినా సరే మీరింకామెను ప్రేమిస్తున్నారా?' అని అడిగాను.

'అవునండి! పాస్టర్‌గారూ! ఆమంటే నాకు తెగని ప్రేమ, వ్యామోహం. అందులోనూ తల్లి లేకపోతే పిల్లలు దిక్కులేని పక్షులై పోతారు కదా? అందుకే ఆమెను క్షమించేయాలనివుంది' అని విలపించాడు.

సరే! నేను 2 రోజుల్లో హైద్రాబాద్ కొస్తున్నాను. సికింద్రాబాద్, వెస్లీ డిగ్రీకాలేజి ప్రక్క నుండే హోటల్ యాత్రినివాస్‌లో వుంటాను. నన్ను వచ్చి కలవండి అని చెప్పాను. హైద్రాబాద్‌లో వారు నన్ను కలిసారు. నేను గట్టిగా 'మీరామెకు విడాకులిస్తే మంచిది' అని చెప్పాను. నేను చెప్పింది వాక్యానుసారమే.

**"నేను మీతో చెప్పునదేమనగా– వ్యభిచారకారణమునుబట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు; విడనాడబడినదానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు"** (మత్తయి 5:32); (మత్తయి 19:9). వ్యభిచారకారణాన్ని బట్టి భార్యను విడనాడ వచ్చున్నట్లుగానే ఈ వాక్యం ధ్వనిస్తోంది. అవునా? అన్నాను.

కానీ అతడు సమ్మతించలేదు. ఎంతసేపు 'మీరు ప్రార్థిస్తే ఆమె తిరిగొస్తుంది. మాకంతేచాలు' అనడం ప్రారంభించాడు. సరే నేను ప్రార్థిస్తాను. ఆమె తిరిగి వస్తుంది. కానీ మారుమనసు, మార్పులేకుండా ఆమె తిరిగి రావడాన్ని బట్టి మీకు కీడేగానీ, మేలుండదని స్పష్టంగా చెప్పాను. నన్ను కలుసుకున్న ఆ చిన్న పిల్లలు వాళ్ళ మమ్మీ తమను వదిలేసి ఎలా యింకొక వ్యక్తితో Autoలో ఎలా వెళ్ళి పోయేదో వివరించారు. అలాగే నేను ప్రార్థించిన తర్వాత ఆమె తిరిగి వచ్చింది. ఒక్క వారం రోజులు తన నటన కొనసాగించింది. తన నిమిత్తం భర్త తెచ్చిన నగలు అన్నీ మూట కట్టుకొని మళ్ళీ యింట్లో నుండి అక్రమ సహవాసం కలిగిన వ్యక్తితో వుడాయించింది.

ఇక అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రానికొస్తే రీనా విషయం కూడా అంతే. కేవలం డబ్బుకోసం అక్రమ సంబంధాలు పెట్టుకొనే వారు ఎంతకాలం నిలిచి వుంటారు? చేతిలో డబ్బుఅయిపోగానే వారి ప్రేమలు కూడా మంచు బిందువుల మాదిరి కరిగిపోతాయి. శరీరిక సాంగత్యం జరిగిపోయిన తర్వాత ఎదుటివారు పాతబడిపోతారు. నిజమైన ప్రేమలేనట్లైతే ఇక ద్వేషించడం, అసహ్యించుకోవడం వదిలిపెట్టడాలు, చంపడం, చంపుకోవడం పోలీసుకేసులు దశలోనికి జారిపోతారు. రీనా విషయం కూడా అలాగే జరిగింది. అలా తీసుకెళ్ళినవాడు ఆమెనకస్మాత్తుగా వదిలేశాడు. నిజమైన ప్రేమ ముఖవర్చస్సుకు, బాహ్యాసౌందర్యానికి సంబంధించిన విషయం కాదు. ఒకవేళ ఒకరిపట్ల ఒకరికి ఆశ జనించటానికి అవి మొదట్లో కొంత వుత్ప్రేరకంగా వుంటే వుండవచ్చు. అలాంటి వాటిలో కొన్ని వివాహానికి దారితీయవచ్చు. అయితే ఆ ఆకర్షణ ఆత్మలోనికి చొరబడి వారిద్దరిని మమేకం చేస్తే తప్ప వారు ఆదర్శ దంపతులుగా వుండలేరు లేకుంటే కేవలం శరీర సుఖం నిమిత్తం లేక వారిద్దరు సంతానం నిమిత్తం, కాకుంటే already కలిగిన పిల్లలకోసం దంపతులిద్దరు **ఏకశరీరులుగా** వుంటారేమో కానీ, ఎన్నటెన్నిటికి **ఏకమనస్కులు** కాలేరు. క్రైస్తవ దంపతులైనంత మాత్రాన ఏకమనస్కులవుతారని

గ్యారంటీ ఏమి కూడా లేదు. క్రైస్తవ విశ్వాసులు, ఆదర్శ జీవితాన్ని జీవిస్తారు అని నేననుకున్న ఒక జంట ఒకర్నొకరు బండబూతులు తిట్టుకుంటూ, ద్వేషిస్తూ, అసహ్యించుకుంటూ, వికృత చేష్టలు చేస్తుండటం చూసి నేను నివ్వెర పోయాను. ఇది సాతాను కార్యం. వారి హృదయాంతరాళాల్లో ఇంకా ఎంతో చేదు దాగివుంది. నిజమైన పశ్చాత్తాపం వారి హృదయాల్లో లేదు. వారి మారుమనసు ఫరో మారుమనసు లాంటిదే. కొంతమంది అవిశ్వాసులలో సైతం ఆదర్శ జంటలను మనం చూస్తుంటాం. ఎందుకంటే వారి హృదయాల్లో వుండే ఒకరిపట్ల ఒకరికి గల నిజమైన ప్రేమ, నిజమైన నికార్సైన మమత ఆపేక్షలే అందుకు కారణం. నిజమైన ప్రేమకు కులమతాలు లేవు. కొన్నిసార్లు కొంతమంది క్రైస్తవులు సైతం ఇక తప్పదు బిడ్డలున్నారు కాబట్టి వారి కొరకైనా జీవించాలి కదా అని బాధతో మూల్గుతూ జీవితాలను యీడ్చుకుంటూ వస్తారు. అయితే అత్యున్నతమైన క్రీస్తు ప్రేమ శత్రువులను క్షమించి, ప్రేమించే యేసుక్రీస్తు AGAPE ప్రేమ వారి హృదయాలలో నుండి ఉద్భవించాలంటే మాత్రం వారు ఖచ్చితంగా పరిశుద్ధాత్మ చేత నింపబడి (రోమా 5:5), పరిశుద్ధాత్మాగ్ని చేత వారి హృదయాంతరాళ్ళో ఎక్కడో, ఏమూలనో దాగిన అహం (Ego) కాల్చివేయబడాల్సిందే. వివాహ విషయం వాక్యం ద్వారా దేవుని వైఖరి చక్కగా ఈ క్రింది వచనంలో వివరించబడింది.

**"వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను; వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును"** (హెబ్రీ13:4).

ఇతన్ని నేను చేసుకోకుండా వుంటే బాగుండేదేమో! నేనామెను చేసుకోకుండా వుంటే బాగుండేదేమో! జీవితాంతం పెళ్ళికాకుండా అలాగే నిలబడిపోయి వుంటే బాగుండేదేమో అనే తలంపులు ఫ్రస్టేటెడ్ మైండ్ (Frustated Mind) నుండే కలుగుతాయి. అటువంటి వారిలో క్రీస్తు ప్రేమ లేదనే చెప్పాలి. భర్త ఎంత నీచుడైనా, ఎంత హింసకుడైనా, అతనిని ఓర్చుకొని దీర్ఘశాంతముతో, మౌనంగా, ప్రేమతో (అసహ్యంతో, జుగుప్సతో కాదు) నిరీక్షించగల్గిన స్త్రీ నిజంగా ముత్యాల కంటే శ్రేష్టమైంది. ఆమె యెహోవా అనుగ్రహించే దానమని చెప్పక తప్పదు. అలాగే భర్తల విషయం కూడా. కొన్నిసార్లు అవిశ్వాసులను సాతాను శోధించినప్పుడు వారు హత్యలు, ఆత్మహత్యలకు కూడా తలపడ్తారు.

ఒక పాస్టర్‌గారి భార్య అమావాస్య, పున్నమిరోజున బహువింతగా ప్రవర్తించేది. వెర్రి చిన్న బిడ్డల వలే దుమ్ములో పొర్లాడేది. తరచుగా జబ్బుపడేది. అలాంటి పరిస్థితుల్లో ఎవరైనా సరే అటువంటి వ్యక్తిని పుట్టింటికి పంపించి వేయడమో లేక ఏదో ఒక రీతిగా వదులుకోవడమో జరుగుతుంది. అయితే ఆ పాస్టరు గారు అలా చేయలేదు. ఆమెకు తాత్కాలిక మతి చాంచల్యం సంభవించి వెర్రి దుమ్ములో, రోడ్డులో పొర్లుతున్నప్పుడు ఎంతో సహనంతో, ప్రేమతో ఆమెను ఇంటికి తీసుకొని వచ్చి, స్నానం చేయించి, తలకు నూనెపెట్టి దువ్వి, జడవేసి అలంకరించి, భోజనం వండి గోరుముద్దలు తినిపించేవాడట. అలాగే అతడు ఆమెతో 7 మంది పిల్లలను కన్నాడు. ఆమె మరణ పడక మీద వున్నప్పుడు బంధుమిత్రులందరూ ఆమెను చూడవచ్చారు. అప్పుడామె యిచ్చిన Statement ఏమిటంటే "నా భర్త నన్ను పెండ్లి దుస్తుల్లో చూసి మురిసిపోయి ఎంతగా ప్రేమించాడో నేటికి అదే ప్రేమను చూపుతున్నాడు. ఇంకా అధికంగా సైతం ప్రేమిస్తున్నాడని' చెప్పి సంతోషంగా, అతిశయపూర్వకంగా భర్తను ప్రశంసిస్తూ దేవునికి తన ఆత్మను అప్పగించింది. హల్లెలూయా!

మనం మన మొదటి ప్రేమను కాపాడుకుంటున్నామా? ఎఫెసులో వున్న సంఘాన్ని గూర్చి ప్రభువు ఆ సంఘాన్ని అన్ని విషయాల్లో ప్రశంసిస్తూ కూడా వారిలోని వొక లోపాన్ని ఎత్తి చూపి యిలా గద్దించాడు.

**"నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును. అయినను <u>మొదట నీకుండిన ప్రేమను నీవు వదలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది.</u> నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లు చేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి; లేనియెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోట నుండి తీసివేతును"** (ప్రకటన 2:3-5).

ప్రియ పాఠకా! దేవుని పట్ల, నీ సాటి మనుషుని పట్ల, భార్య పట్ల, భర్తపట్ల, బిడ్డల పట్ల నీ మొదటి ప్రేమను కాపాడుకుంటూ దాన్ని కొనసాగిస్తున్నావా? ఇద్దరు మనుషుల మధ్య విభేదాలు రావడానికి మూలకారణం చాలా వరకు వారి మధ్య చెలరేగే Ego అహం అనే problem . కానీ తన్నుతాను తగ్గించుకొని సమస్తాన్ని వదిలి, రిక్తునిగా ఈలోకానికి వచ్చి సిలువలో వ్రేలాడుతున్న సృష్టికర్త యేసయ్యను చూసైనా మన కఠిన హృదయాలు బద్దలుకావాలి.

**"క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని। మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను"** (ఫిలిప్పీ 2:5-8).

రీనాను తీసుకొని వెళ్ళినటువంటి వాడు కొంతకాలమైన తర్వాత నడిసముద్రంలో ఆమెను వదిలేశాడు. ఆమె దిక్కుతోచని స్థితిలో అమెరికా బయల్దేరింది. తన్ను క్షమించమని భర్త నెంతగానో ప్రాధేయపడింది. అయితే రాజ్ ఎంతమాత్రం ఆమెను అంగీకరించేది లేదని భీష్మించుకొని కూర్చొన్నాడు. కానీ అప్పటికే కొన్ని విచిత్రమైన సంగతులు ఆ కుటుంబాలలో సంభవించాయి. వారిలో అందరికంటే

పెద్దక్క, చిన్నక్కలిద్దరూ యేసుప్రభువును అంగీకరించారు. తమ తల్లిని గూర్చి ఎన్నో కథలు కథలుగా విన్న ముగ్గురు పిల్లలు యిప్పుడు తల్లి కనబడడంతో తండ్రికి భయపడి వెంటనే ఆమెతో మాట్లాడలేక పోయినా వారి హృదయాలలో ఆమెపట్ల ఎందుకో ఏదో అపేక్ష వారికి జనించింది. సర్వసాధారణంగా తల్లి చెడ్డదైనా, తల్లి ప్రేమకు మోహం వాచిన బిడ్డలు ఆమె చేసిన వేవి పట్టించుకోకుండా ఆమె ఒడిలోనికి దూకడానికి రెడిగా వుంటారేమో! ఎవరి విషయంలోనైనా ఏమో గానీ ఈ విషయంలో మాత్రం అలాగే జరిగింది. రాజ్ నిస్సహాయ స్థితిలో పడిపోయాడు. అందర్ని అన్నింటిని వదిలి ఎక్కడికైనా పారిపోదామని అనుకున్నాడు. కాని ఎక్కడికి పోగలడు? పోదామన్నా పోలేని దుస్థితి. చివరికి లొంగిపోయి భార్యను యింట చేర్చుకోక తప్పలేదు. అయితే ఒక గట్టి షరతు విధించాడు. తాను బ్రతికున్నంత కాలం ఆమెతో ఎటువంటి సంబంధం వుండదని ఆమె చేతి వంట తిననని ఆమెతో మాట్లాడనని, ఆమె కూడా తనతో ఎన్నడు మాట్లాడకూడదని, తనకంటపడకూడదని అలాగైతేనే వుండవచ్చని ఖండితంగా చెప్పాడు.

కానీ రీనా జీవితం పూర్తిగా మారిపోయింది ఆ కుటుంబం చూపిన క్రీస్తు ప్రేమశక్తికి గుండెబ్రద్దలై ప్రభుని పాదాల వద్ద పడి ఎంతో విలపించి తన పాపమంతా ఒప్పుకొని బాప్తీస్మం పొంది లోతైన ఆత్మీయ అనుభవాలలోనికి నడిపించబడింది. క్రమం తప్పకుండా యింటిని ప్రార్థనలతో, స్తుతులతో నింపివేసేది. ఏదేమైనప్పటికిని భార్యాభర్తలు ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం యింటి పాలన అంతా చిన్న అత్త చూస్తుండటంతో పిల్లలు కొంత దారితప్పారు. ముఖ్యంగా ఒక కుమారుడు చెడు సహవాసాన్ని బట్టి పిల్లల జైలుకు కూడా పోయి రావాల్సివచ్చింది. తలిదండ్రుల మధ్య సఖ్యత లేకుంటే అలాగే జరుగుతాయి.

ఇటువంటి పరిస్థితుల్లో నేనాగృహంలోకి ప్రవేశించడం జరిగింది. భార్యభర్తల మధ్య మాటల్లేక చాలా సం॥రాలే గడిచిపోయాయి. నేను గృహంలో వుండి అందరితో విడివిడిగా, కలివిడిగా కూడా మాట్లాడాను. రక్షణ మార్గం బయల్పరచాను. రాజ్ తండ్రి రామేశ్వర్ మాత్రం సువార్త వినడానికి ఎంతమాత్రం యిష్టపడేవాడు కాదు. క్రైస్తవ్యాన్ని అనుసరించడం వల్ల హిందూ ధర్మాన్ని పూర్తిగా విడిచిపెట్టడం వల్ల తన బిడ్డలు భ్రష్టులైపోయారని ఆయన అభిప్రాయం. (అయితే చివరికి తాను మరణించే ముందు ఆయన రక్షింపబడ్డాడు) అటువంటి పరిస్థితుల్లో ఆ యింట్లో ప్రతిరోజు వాక్యం చెబుతూ, ప్రతి వొక్కర్ని బలపరుస్తున్నా రాజ్‌ని మాత్రం కలవడం కుదరలేదు. రాజ్‌ను ఎవ్వరూ కలవడానికి సాధ్యం కాదంటూ, అందరు అతడంటే వణకిపోతున్నారు. నేను ధైర్యంచేసి ఒకరోజు అర్థరాత్రి అతని గదిలోనికి వెళ్ళాను. చేతిలో బైబిల్ తీసుకొని వెళ్ళలేదు. వెళ్ళి నన్ను నేను పరిచయం చేసుకున్నాను. "అవును! మిమ్మును గూర్చి విన్నాను" అన్నాడు. ఒక వృద్ధునితో కలిసి మద్యం తాగుతూ ఫిజి దేశం నుండి తన import 'కావా' Import Export business ని గూర్చి Phone లో మాట్లాడుతున్నాడు. నన్ను కూడా మందు తాగమని ఆహ్వానించాడు. నేను తిరస్కరించాను. బీర్ తీసుకుంటే మంచిది అదిపెద్ద మద్యంకాదు. కానీ అది తాగితే శరీరం చలవ చేస్తుంది 'జిన్' ladies drink అని అతని ముందున్న రకరకాల మద్యపానీయాలను గూర్చి అతడు మాట్లాడ్తూంటే అతన్ని ఆపి నా పాత జీవితంలో నాకు తెల్సిన కొన్ని బ్రాండ్‌ల పేర్లు నేను చెప్తే అదిరిపోయాడు. మళ్ళీ తేరుకొని ఆనందించాడు. పగలబడి నవ్వాడు. పూర్తిగా నా friend అయిపోయాడు. మోహంలో వుండే క్రౌర్యం మటుమాయమైంది. ఇండియా గూర్చి, Tajmahal ను గూర్చి చాలా ప్రశ్నలు అడిగాడు. అన్నిటికి ఓపిగ్గా సమాధానమిచ్చాను.

ఇండియాకొస్తే అన్నీ చూపిస్తానని చెప్పాను.

"ఎందుకు? మీరు drinking మానేశారు" అని నన్ను అడిగాడు తటాలునా. 'ఈ బ్రాండ్ మత్తు పదార్థాలన్నిటికంటే మహా శ్రేష్టమైన, మహా అమూల్యమైన wine (ద్రాక్షారసం) నాకు దొరికిందన్నాను'. దాంతో అతడు అదిరిపడ్డాడు. ఏంటది? ఏంటది? 50 సంవత్సరాలు భూమిలో దాచిపెట్టి అది పూర్తిగా పరిపక్వమైన తర్వాత తీయబడిన ఫ్రెంచ్ మద్యమా! అని ఎంతో ఆతృతగా అడిగాడు. చెబుతానని చెప్పి నా గదికి వెళ్లి బైబిల్ తీసుకొని వచ్చి పరమగీతం మొదటి అధ్యాయం మొదటి నాలుగు వచనాలు చదివి వినిపించాను. **"సొలొమోను రచించిన పరమగీతము, నోటిముద్దులతో అతడు నన్ను ముద్దు పెట్టుకొనును గాక నీ ప్రేమ ద్రాక్షారసముకన్న మధురము. నీవు పూసికొను పరిమళతైలము సువాసనగలది నీపేరు పోయబడిన పరిమళతైలముతో సమానము కన్యకలు నిన్ను ప్రేమించుదురు. నన్ను ఆకర్షించుము మేము నీ యొద్దకు పరుగెత్తి వచ్చెదము రాజు తన అంతఃపురములోనికి నన్ను చేర్చుకొనెను. నిన్ను బట్టి మేము సంతోషించి ఉత్సహించెదము ద్రాక్షారసముకన్న నీ ప్రేమను ఎక్కువగా స్మరించెదము యథార్థమైన మనస్సుతో వారు నిన్ను ప్రేమించుచున్నారు"** (పరమ 1:4)

"అన్నింటికన్నా మధురమైంది, శ్రేష్ఠమైంది, మరువలేనిది క్రీస్తు ప్రేమనే!

అయినా రాజ్ నీ వీ రీతిగా రాత్రింబగళ్ళు తప్పత్రాగుతు నీ ఆరోగ్యాన్ని ఎందుకు పాడుచేసుకుంటున్నావ్? నిన్ను నీవు ఇలా slow paison తీసుకొని ఎందుకు నిన్ను నీవు చంపుకుంటున్నావ్?" అని ప్రశ్నించాను. నీ దేహం నీదికాదు. నీవు విలువ పెట్టికొనబడ్డావ్. యేసుప్రభువు తనస్వరక్తమిచ్చి నిన్ను కొనుక్కున్నాడు. ఇప్పుడు నీ దేహం పరిశుద్ధాత్మకు నిలయం కావాలని నీవు నడుస్తున్న దేవాలయంగా (Walking Temple) మారిపోవాలని ప్రభువు కోరుకుంటున్నాడు. (I కొరింథి 6:19-20) (I కొరింథి 3:16-17) (అపొ.కార్య. 20:28)" అలా మాట్లాడ్తుంటే నా గుండె బహు భారభరితమైపోయింది. నా స్వంత తమ్ముడే అలా అయిపోయాడన్న feeling వచ్చింది నాకు. అతన్ని గూర్చి ఆత్మ అనుగ్రహించిన భారము నా గుండెలను పిండివేసింది. నాకు తెలియకుండానే నా కన్నుల్లో నుండి కన్నీరు ముందుకు దూకింది. నా మాటల్లోని యదార్థ ప్రేమనతడు పసికట్టాడు.

నా వైపు తేరిచూశాడు రాజ్! అతని కండ్లు నిప్పుకనికల వలే ఎర్రగా వున్నాయ్!?" "నీకు తెలియదా? నేనెందుకిలా తయారయ్యానో,

ఇంట్లో వాళ్ళు చెప్పే వుంటారే?" అని ప్రశ్నించాడు. నేను తల పంకించాను. మళ్ళీ, అతడే నన్ను ప్రశ్నించాడు. "నీవే నా స్థితిలో వుంటే ఏం చేసేవానివి?" అని సూటిగా నా కళ్ళలోనికి చూస్తూ ప్రశ్నించాడు. 'ద్రోహిని నరికి ముక్కలు చేసేవాడ్ని' అన్నాను.

నా సమాధానంతో అతడు ఉద్విగ్నుడై దిగ్గున లేచాడు. ఆయన్ను కలిసిన పాస్టర్లు ఇతర వ్యక్తులందరు నీవు క్షమించాలి, క్షమించాలి, భార్యతో మాట్లాడాలి అని వుద్బోదలు నూరిపోసినవారే కానీ ఎవరు ఈ సమాధానాన్ని ఆయనకిచ్చి వుండరని నేననుకుంటున్నాను. నా మాటవిని రాజ్ చేయిచాపి shakehand యిచ్చి Now really you are my friend అన్నాడు ఆనందోద్వేగాలతో వూగిపోతూ. నేను మళ్ళీ మాట్లాడుతూ "నిజమే! క్రీస్తు లేకపోతే అలా పగతో ద్రోహిని ముక్కలు ముక్కలు చేసే వాన్నేమో. కానీ క్రీస్తు మన జీవితంలో ప్రవేశించిన తర్వాత రాతి గుండె పోయి మాంసపుగుండె వస్తుంది గదా? అన్నాను. మళ్లీ నేను చెప్పిన సమాధానం క్రీస్తు నా జీవితంలో లేకుండా వుండి వుంటే అలా చేసేవాన్నని కానీ క్రీస్తును బట్టి యిప్పుడు నా జీవితం పూర్తిగా మారిపోయిందని, పగతీర్చుకొనే పని ప్రభునికే. వదిలేస్తానని చెప్పాను (రోమా 12:17-21). మన పాపాలకై మరణించిన యేసయ్య మన పాపాలను క్షమించి ఉచితంగా మనలను నీతిమంతులుగా తీర్చాడు కాబట్టి మనం యితరుల పాపాలను క్షమించాలి అని చెప్పాను (మత్తయి 6:14-15) మార్కు 11:25-26). ఇకపోతే నేను మీకు అందించదలుచుకున్న ఆ మహాశ్రేష్టమైన ద్రాక్షారసం క్రీస్తు ప్రేమ అనే ద్రాక్షారసమే" అని ఆ రాత్రి చాలాసేపు ప్రార్థిస్తూ అతనికి వాక్యం చెప్తూ వుండిపోయాను. చివరికి తెల్లవారు జామున యేసుక్రీస్తును రాజ్ హృదయంలో చేర్చుకున్నాడు. వారి కుటుంబాలన్ని బయటే వేచియున్నాయి. Operation Theater లో ఒక రోగికి Operation జరుగుతున్నప్పుడు బంధుమిత్రులు అందరు బయటే వేచి వున్నట్లు. అందర్ని లోపలికి రమ్మన్నాను. రీనా సుడిగాలిలా గదిలోనికి దూసుకొని వచ్చి భర్త పాదాలను చుట్టుకొని పోయి వెక్కివెక్కి ఏడుస్తూ క్షమాపణలు చెప్పసాగింది. అంతకుముందైతే ఆమె అలా చేయడానికి ప్రయత్నించినా అసహ్యంచుకొంటూ కాళ్ళు విదిలించుకొని వెళ్ళిపోయేవాడట. ఇప్పుడైతే సజల నేత్రాలతో ఆమెను లేపి గుండెకు హత్తుకొన్నాడు. I am also sorry అని మనసారా చెప్పాడు. ఇద్దర్ని మోకరింపచేసి చేతులు చేతులు పట్టించి నేను ప్రార్థిస్తుండగా ఆ గృహంలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. ప్రతి ఒక్కరు దేవున్ని స్తుతించడం ప్రారంభించారు. ఆ రోజు ఉదయం 10 గంటల వరకు నిద్రపోయాన్నేను. హల్లెలూయా!

దాదాపు వారి కుటుంబాల మధ్య 10 రోజులు గడిచిపోయింది. అదే 10రోజులు East వైపు వెళ్ళివుంటే అంటే Newyark, Newjersy కి గానీ, Chicago కి గానీ, ఇతర ప్రాంతాలకు, దేశాలకు వెళ్ళినా ఎన్నో సంఘాలలో మాట్లాడగలిగే వాన్ని. వారిచ్చే కానుకలు వారం వారం ఇండియాకు పంపించేవాన్ని. ఇప్పుడైతే అదేమీ లేదు కదా అని మదనపడసాగాను నా మనసులో. నా ఆత్మలో ప్రభువును చూసాను నేను. ఆయన నవ్వుతున్నట్లన్పించింది నాకు. మరుక్షణం డెయిజి వచ్చి నా గది తలుపుకొడుతూ 'లోపలికి రావచ్చా పాస్టర్‌గారు' అంది. welcome అన్నాను. ఆమెకు ఒక కాలు పోలియో! అలాగే కొద్దిగా కాలు ఈడ్చుకుంటూ వచ్చి కూర్చుంది. "రాత్రి జరిగిన విషయం మహాద్భుతమైన అపురూపమైన దైవ విజయం. ఎంతోమంది ప్రార్థించారు. ప్రయత్నించారు. కానీ ఎంతమాత్రం కుదరంది దేవుడు మీ ద్వారా జరిగించారు. నిజంగా మీరొక అపురూపమైన వ్యక్తి. దేవుడు మా కోసమే మిమ్మలను ఈ ప్రాంతానికి పంపించాడు. దేవుడు నాతో మాట్లాడాడు. నేను దాచుకొన్న డబ్బు మీకివ్వాలని. అని ఒక Cover యిచ్చి వెళ్లిపోయింది. అందులో వెయ్యి డాలర్లు ఉన్నాయి. రాజ్ దంపతులు లోపలికొచ్చారు". మీ పరిచర్య కోసం మీకు ఏది అవసరమో చెప్పండి. ఎంతైనా పర్వాలేదు కొనిస్తాం అన్నారు. డోరతి భర్త Chocolate Factory లో పని చేస్తున్నాడు. పెద్ద బుట్టనిండా రకరకాల chocolates తీసుకొని వచ్చాడు. విషయం బేఏరియా(Bay Area) లో ఫిజి సంఘాలన్నిటికి ప్రాకి పోయింది. అంతే! కుప్ప తెప్పలుగా ఆహ్వానాలొచ్చి పడడంతో అనేక సంఘాల్లో మాట్లాడాల్సివచ్చేది. డబ్బుకు కొదువలేదు. ఒక రాత్రి ఆత్మ "Now are you satisfied? " "తృప్తిగా వుందా" అని అడిగాడు నన్ను. నేను ఇంకేమి సమాధానం ఇవ్వగలను? అప్పటికే నా హృదయం ఆనందంతో పొంగి పొర్లుతోంది. సంతుష్టి సహితమైన దైవ భక్తి గొప్ప లాభసాధకమైనది. (I తిమోతి 6:6) అవునా!

నాకుండే బలహీనత ఇతరులను సంతోష పెట్టడానికి నన్ను నేను బాధపడాల్సి వచ్చినా మౌనంగా సహించడమే. ఉదాహరణకు Cooldrinks త్రాగడం నాకు ప్రమాదకరమని తెల్సినా ఎదుటివారు త్రాగమని ప్రేమతో యిచ్చి బ్రతిమలాడితే త్రాగేయడమే. ప్రభువా మరణకరమైన దేది తాగినా అది వారికి హానిచేయదు అని అన్నావు కదా అని మనసులో అనుకొనేవాన్ని. భోజన విషయాల్లో ప్రజలు బలవంతపెట్టడాలు. మొహమాటాలు నన్ను ప్రమాదపు అంచుల్లోకి తీసుకెళ్తున్నాయని గ్రహించినా, నన్ను ఆహ్వానించే వారి హృదయం గాయపర్చబడకుండా తినేసేవాణ్ని.

ఇక్కడ కూడా విస్తారమైన ఆహ్వానాలొచ్చే సరికి శరీర ఆరోగ్యాన్ని సహితం ఆలోచించక Sanfrancisco లో యింకా అనేకచోట్ల విరామం లేకుండా పరిచర్య జరిగించి శారీరికంగా బహు బలహీనున్నయ్యాను. ఆత్మ సిద్ధం, శరీరం బలహీనం. నేనెప్పుడు బలహీనుడనో అప్పుడు క్రీస్తును బట్టి బలవంతున్ని. ఎవడు బలహీనుడో వాడు బలవంతుడనుకోవాలనే మాటలను పదే పదే మననం చేసుకుంటూ అలాగే పరిచర్యలో సమయం వెళ్లబుచ్చేవాన్ని. ఒక రాత్రి డానియేల్ అనే ఫిజి వ్యక్తి యింట్లో పడుకొన్నప్పుడు నా వళ్ళు భయంకరమైన నొప్పులతో ముఖ్యంగా కాళ్ళు, భయంకర విపరీత నొప్పులతో నిద్ర పట్టలేదు. ఏం చేయాలో తోచలేదు. ఆ యింట్లో ఎవరైనా చిన్న పిల్లలున్నట్లయితే వారిని పిలిపించుకొని కాళ్ళ మీద ఎక్కించుకొని బాగా తొక్కించుకోవాలని వున్నా ఆ ఇంట్లో డానియేల్ అతని తల్లిదండ్రులు తప్ప ఎవరూలేరు. అప్పటికే రాత్రి దాదాపు ఒంటిగంట అయ్యింది. నేను నా పడక మీద నుండి లేచి కూర్చొని మత్తయి సువార్త 4వ అధ్యాయం 11వ వచనం చదివాను. **"అంతట అపవాది ఆయనను విడిచిపోగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి"** (మత్తయి 4:11).

ఈ వాక్యంలో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసినట్లు వుంది. దేవదూతలు మీకు కూడా పరిచరాకులని బైబిల్‌లో ఎక్కడో వ్రాయబడినట్లు గుర్తొచింది నాకు. వెంటనే మోకరించి ''ప్రభువా! ఎంతో అలసి, సొలసి భయంకరమైన ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్న నాకు సేదదీర్చి పరిచర్య చేయడానికి దూతలను పంపించండి" అని ప్రార్థించి కళ్ళు మూసుకొని పడుకున్నాను. ఎప్పుడెప్పుడు దేవదూతలు దిగొస్తారోనని ఎదురు చూడ్డం ప్రారంభించాను. దేవదూతలేమి దిగిరాలేదు కానీ, ఆ అర్థరాత్రి సమయంలో నేనున్న వారింటి calling bell మాత్రం గట్టిగా మ్రోగింది. Daniel లేచి వచ్చి తలుపు తీస్తే వారెరిగిన వొక భార్యభర్తల జంట ఎక్కడ్నుండో లోపలికొచ్చి పలకరించారు. ఆ భార్య కొంత గర్భవతిగా వున్నట్లు కూడా గ్రహించాను. యింటిల్లిపాది వారితో ముచ్చటించాక Daniel వారినుద్దేశించి 'లెండి మీకు పడకలు సిద్ధపరుస్తాను పడుకుందురు గాని' అన్నాడు. అయితే వారు మేము పడుకోడానికి రాలేదుగానీ మీ వూరి మీద పై రాష్ట్రానికెళుండగా ఎందుకో మాకు మీ ఇల్లు దర్శించాలని ప్రగాఢమైన కోర్కెను దేవుడు కలుగజేశాడు. మీరేమైన trouble లో వున్నారేమో అనుకొని మిమ్ములను చూసి పలకరించి వెళ్ళిపోదామనుకొని వచ్చాం. అంతా బాగున్నారు కదా? అని ఆ జంట అడిగితే అంతా కులాసానే, అని Daniel ప్రత్యుత్తరమిచ్చాడు. 'మరెందుకు దేవుడు మనల్ని ఇక్కడికి పంపించినట్లబ్బా' అని భార్యాభర్తలిద్దరు ఒకరి మొఖం ఒకరు చూసుకున్నారు.

అంతలో Daniel తటాలున ఏదో గుర్తుకు వచ్చినట్లు దేవుడు మా ఫిజి ప్రజల మధ్య ఒక గొప్ప ప్రవక్తను ఇండియా దేశం నుండి పంపించాడు. ఆయన వలన అద్భుతాలు, స్వస్థతాకార్యాలు జరుగుతున్నాయి. అయిన మేల్కొని వుంటే మీకు పరిచయం చేస్తాను. సాధారణంగా ఆయన రాత్రంతా నిద్రపోడు. బైబిల్ చదువుతునో, ప్రార్థిస్తునో వుంటాడు. అని వచ్చి నా గదిలోనికి తొంగి చూసాడు. నేను ప్రక్క గది నుండే వారి సంభాషణలు వింటున్నాను. ఆ జంటను నా గదిలోనికి రమ్మని పిలిచాడు Daniel. వారు లోనికొచ్చి కూర్చొని పరిచయాలయ్యాక అతని భార్య నా వైపు తేరిచూస్తూ 'ఏంటి చాలా Tired గా వున్నట్లున్నారే మీరు! చాలాచోట్ల తిరిగారటకదా పరిచర్య కొరకు ఈరోజు? ఒళ్ళు నొప్పులు (Body pains) వున్నాయా మీకు?" అని అడిగింది ఎంతో అప్యాయంగా. నేను అదరి పడ్డాను. 'లేదు లేదంటూ' నసిగాను. 'నిజం చెప్పండి' అని ఆమె రెట్టించింది. నేను సిగ్గు సిగ్గుగా అవునంటూ నా తలవూపక తప్పలేదు. అంతే భార్య భర్తలిద్దరూ లేచి నిలబడ్డారు. 'అయితే ప్రభువు మీ కోసమే మమ్మల్నిక్కడకి పంపించాడు. నా భార్య బాగా పేరున్న Physio Thearapist ఈ రోజు మీకు మంచి మసాజ్ ఇస్తామని' చెప్పి వద్దూవద్దంటున్నా వినకుండా ఒక పెద్ద బల్ల మీద నన్ను పడకోబెట్టి వేడి వేడి నీళ్ళు సిద్ధం చేయించి వాళ్ళ లెదర్ బ్యాగ్ నుండి రకరకాల oils తీసి నాకు మసాజ్ చేయసాగారు. గర్భిణి స్త్రీతో అలా పరిచర్య చేయించుకోవడం బాగుండదని నేనెంత ప్రతిఘటించినా వారు వినలేదు. దాదాపు 2,3 గంటలు ఒళ్ళంతా మసాజ్ చేసి తలస్నానం చేయించి steem bath యిప్పించి నన్ను పరుపు మీద పడుకోబెట్టారు. ప్రతిరాత్రి ఒళ్ళు నొప్పులతో నిద్రేపట్టేదే కాదు. ఆ సమయంలో అయితే నిద్ర తన్నుకొని వస్తోంది. వారికి సరిగా వీడ్కోలు కూడా చెప్పలేకపోయాను. అంతమత్తుగా పడుకొని ఉదయం దాదాపు 11 గంటలకు నిద్ర లేచాను. రాత్రి జరిగింది కలా! నిజమా! అని భ్రాంతి కలిగింది నాకు. లేదు లేదు నూటికినూరు పాళ్ళు నిజమే.

**అయితే దేవదూతలు వచ్చి పరిచర్య చేయడమంటే ఇదేనా!? అవునేమో! నవ్వొచ్చింది నాకు!**

---

## ఏప్రియల్ 2010 నెలలో దైవజనులు బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్‌గారు ప్రసంగించు సభల వివరాలు

| ఎల్షద్దాయ్ చర్చి ప్రతిష్ఠ | అద్భుత సువార్త స్వస్థత మహాసభలు | యేసు క్రీస్తు సత్యసువార్త సభలు |
|---|---|---|
| ది. 12-4-2010 సోమవారం<br>ఉదయం 10 గంటలకు | 23, 24 ఏప్రియల్ 2010 శుక్ర, శనివారంలు | ది. 25-4-2010 ఆదివారం |
| స్థలం :<br>బండ్లమోటు<br>గుంటూరు జిల్లా. | స్థలం : గుడేటి ప్రకాశరావుగారి ఇంటివద్ద పందిరిలో<br>ఉడ్‌పేట, విజయవాడ. | స్థలం :<br>నందిపాటి ధర్మారావు గారి ఖాళీస్థలంలో<br>తక్కెళ్ళపాడు, పెదకాకాని మండలం, గుంటూరుజిల్లా. |

**సమయం : ప్రతి రోజూ సాయంత్రం గం. 6-30 ని॥లకు**

**అందరికీ ఆహ్వానం**

యువజ్యోతి

# విశ్వాస విజయం–IV

## (పెద్ద కథానిక) రచన - సిరి



"స్వప్నా! సార్ గారు నీ వివాహం త్వరగా జరిపించాలని చూస్తున్నారు కదా! మరి వివాహాన్ని గూర్చిన వుద్దేశ్యం నీవు బాప్తిస్మం తీసుకున్నతర్వాత మారిపోయిందా లేదా? విశ్వాసులు అవిశ్వాసులతో విజ్జోడు కాకూడదు గదా?" అని ప్రశ్నించాడు శ్రీధర్.

"ఎవర్ని చేసుకున్నా నీలాంటి పిరికివాన్ని మాత్రం చేసుకోను బాబోయ్" అన్నది స్వప్న. శ్రీధర్‌కు వేకువజామున ఒక కల వచ్చింది. ఆ కలలో తాను, స్వప్న పెళ్ళి దండలు మార్చుకుంటున్నట్లు కనిపించింది. వులిక్కిపడి లేచాడు. తన హృదయాంతరాలలో ఏదో ఒక మూలన దాగిన వూహ అలా కలరూపంలో బయటికొచ్చిందేమో అని అనుకున్నాడు. ఆ రోజంతా వుపవాస ముండి ప్రార్థించాడు. దర్శనంలో తాను చూసిన దృశ్యం మాత్రం చెరిగిపోవడం లేదు. ప్రార్థిస్తుంటే క్రింది వాక్యం తనకు రేమా వాక్కుగా ప్రభువు దయచేశాడు.

**"దేవుడు ఏకాంగులను సంసారులుగా చేయువాడు. ఆయన బంధింపబడినవారిని విడిపించి వారిని వర్ధిల్లజేయువాడు. విశ్వాసఘాతకులు నిర్జలదేశమందు నివసించుదురు"** (కీర్తన 68:6).

ఆ రోజు రాత్రి స్వప్న కూడా వివాహాన్ని గూర్చిన తలంపులతో నిండిపోయింది. దేవుని ఆత్మ నడుపుదలతో తాను ధైర్యం చేసి బాప్తీస్మం ఐతే తీసుకొంది కానీ తన తండ్రి 6 నెలల క్రితం కుదిర్చి 6 నెలలు వాయిదా పడిన సంబంధం యిప్పుడు తాను చేసుకోలేదు.ఎందుకంటే అతడు అవిశ్వాసి. యేసుప్రభుని నమ్మి అన్యులను వివాహం చేసుకొనే స్త్రీలు జీవచ్ఛవాల్లాంటి వారు. వారిలాగా భర్తను మెప్పించడానికి బయట విగ్రహాలకు మ్రొక్కుతూ బాత్‌రూమ్‌లో రహస్యంగా బైబిల్ చదువుతూ ప్రార్థించుకొంటూ వుండేగతి తనకు పట్టకూడదని ఆమె మనసారా కోరుకున్నది. 'ప్రభువా! వివాహ విషయం కూడా నీ చిత్తం నాకు బయలు పరచు. నీ చిత్తానుసారియైన వ్యక్తిని నాకు కనుపరచు ప్రభువా!' అని ప్రార్థించి పడుకొన్నది. ఆ రాత్రి తన ఆత్మలో శ్రీధర్, శ్రీధర్ అనే పేరు మార్మోగుతోంది. ఎవరో ఆపేరు పదే పదే పలుకుతున్నట్లన్పించింది. అకస్మాత్తుగా నిద్రలేచి 'ప్రభువా! నీ వాక్యం ద్వారా నాతో మాట్లాడు, నీ రేమా వాక్కు నాకు దయచేయ్. అని బైబిల్ తెరచింది. ఆమెకు యెష 58వ అధ్యాయం 7 వ వచనం వచ్చింది. ఆ వాక్యం చదువుతుంటే ఆమెకు ఆ వాక్యంలోని భాగం రేమా వాక్కుగా అనుగ్రహించబడినట్లు అర్థమైంది. అదేంటంటే నీ రక్త సంబంధికి ముఖం తప్పించకు. అనే మాట! బావను చేసుకోవటం ప్రభుని చిత్తమని గ్రహించింది. దేవుని స్తుతించి మళ్ళీ పడుకొంది. ఉదయం లేవగానే బావా మరదల్లిద్దరు డ్రాయింగ్ రూంలో కూర్చొని మౌనంగా ఒకరి మొఖాల్ని ఒకరు చూసుకోవడం ప్రారంభించారు.

నెమ్మదిగా స్వప్న స్వరం పెగల్చుకొని "బావా దేవుడు నాతో రాత్రి మాట్లాడాడు" అంది. ఏ విషయం?! అని అడిగాడు శ్రీధర్ ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ "వివాహ విషయమేనా?" అని అడిగాడు. "అరే బలే కనుక్కున్నావే?" అంది స్వప్న నవ్వుతూ.

వాస్తవానికి స్వప్న పెళ్ళి ఎప్పుడో జరిగిపోవాల్సింది. కానీ అంత సిద్ధపాటు జరిగింతర్వాత వరుడు అకస్మాత్తుగా తనకు 6 నెలల టైమ్ కావలనడంతో స్వప్న పెళ్ళి 6 నెలలు వాయిదా పడింది. ఆ మధ్యకాలంలోనే ఈ సంఘటనలన్నీ సంభవించాయి. కాబట్టి ఏం చేయాలో స్వప్నకు పాలుపోవడం లేదు.

"నిజమే! దేవుడు నాతో రాత్రి నా పెళ్ళిని గూర్చి మాట్లాడాడు" అంది స్వప్న. "అంటే అర్నెళ్ళ క్రితం పెళ్ళి ఫిక్స్ అయిపోయిన వరున్నే చేసుకోమన్నాడా దేవుడు నిన్ను?" అని ప్రశ్నించాడు. శ్రీధర్ కొంత ఉక్రోషంగా. స్వప్న గట్టిగా నవ్వింది. అలా దేవుడు చెప్తే నేను తప్పకుండా చేసుకుంటాను కానీ దేవుడు నాకు యింకొక వ్యక్తిని చూపించాడు" అంది గుంబనగా! దేవుడు నాతో కూడా మాట్లాడాడు. అదీ నా పెళ్ళిని గూర్చి" అన్నాడు శ్రీధర్. "వధువును చూపించాడా? ఎవరామె" అని అడిగింది స్వప్న కుతూహలంగా! దానికి బదులుగా శ్రీధర్ "ఆమె నాకు అందనంత ఎత్తైన స్థితిలో ఆకాశంలో ప్రకాశిస్తున్న ఒక అందమైన తార" అన్నాడు శ్రీధర్. ఇద్దరు ఒకర్నొకరు చూసుకొని ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు. ఒకరి హృదయం ఒకరితో పంచుకున్నారు.

"ఒకవేళ మన వివాహం జరగకపోతే? అని అడిగింది స్వప్న. మనం మేజర్స్ కాబట్టి బయటికెళ్ళి వివాహం చేసుకోవచ్చుకదా! నీవు నన్ను పోషించలేవా?" అని అడిగింది స్వప్న.

"పోషణ విషయం కాదు మనం అలా చేస్తే దేవునికి కలిగే దూషణ బహు గొప్పదిగా వుంటుంది. మన వివాహం దేవుని చిత్తమని స్పష్టంగా బయల్పర్చబడినప్పుడు మన పెళ్ళి జరిగిపోయిందనే విశ్వాసంతో దేవున్ని స్తుతించడం ప్రారంభిద్దాం. ఎట్టి పరిస్థితుల్లో కూడా దేవునిలో, దేవుని వాక్య విషయంలో అవిశ్వాసపడకూడదు. ఆయన సంకల్పాన్ని, వాగ్ధానాన్ని నమ్మని స్థితిలో మనముండకూడదు" అన్నాడు శ్రీధర్ ధృఢంగా!

"పోనీ బావా డాడితో సత్యం చెప్పెయ్యమంటావా?" అని అడిగింది స్వప్న." No, No స్వప్న అలా నీవు ఎన్నటికి చెప్పకూడదు. ఎందుకంటే తాను లేకపోవడం చూసి నేను నిన్ను పూర్తిగా మార్చేసి తనను వంచించానని మామా సార్ అనుకోవచ్చు. మనం ప్రార్థిద్దాం. అద్భుతఘడియ దైవజనుని కూడా ప్రార్థించమందాం. వారి ప్రార్థనలు బహు బలమైనవి. అక్కడ అనేక అద్భుతాలు నిరంతరాయంగా జరుగుతున్నాయ్. మన వివాహం జరిగేటట్లు 'అద్భుతఘడియ' దైవ సందేశకులు ప్రార్థించి 'జరుగుతుంది' అంటే జరిగినట్లే. ఇద్దరూ ఫోన్లో మాట్లాడితే ఆ దైవజనుడు 'మీ పెళ్లి దేవుడు జరిగించాడు' అని ప్రకటించాడు. వారి ఆనందానికి అంతేలేదు!.

★ ★ ★ ★ ★

భుజంగరావ్‌గారు తన కుమార్తె స్వప్న వివాహం తాను ముందుగా నిర్ణయించిన వ్యక్తితోనే జరిపించటానికి నిర్ణయం చేసి పెళ్ళి పత్రికలు ముద్రించేశాడు. కొండమీద పెళ్ళి ఏర్పాటు, యితర పెళ్ళి బాధ్యతలన్నీ శ్రీధర్‌కు అప్పచెప్పాడు. స్వప్నకు తల తిరిగిపోతోంది. 6 నెలల క్రితమైతే కోట్లకు అధిపతియైన అందగాడైన ఆ అన్యున్ని చేసుకోవాలని వుబలాటపడేది కానీ ఇప్పటి పరిస్థితివేరు. స్వప్న రహస్యంగా శ్రీధర్‌ను పిలిపించి "ఏంటి బావా ఇదంతా? ఇప్పటికైనా మించిపోయిందిలేదు. బయటికెళ్ళిపోదాం, బాగా ఆలోచించుకో" అంది. అందుకు శ్రీధర్ ఎంతమాత్రం

ఒప్పుకోలేదు. 'విశ్వాసమనేది కళ్ళకు కనబడే అంశాల మీద ఆధారపడి వుండదు. అది దేవుని వాక్యం మీద మాత్రమే ఆధారపడి వుంటుంది. కలవరపడకు. మన విషయంలో దేవుని చిత్తం తప్పక నెరవేరుతుంది' అన్నాడు. ఇద్దరు చేతులు చేతులు పట్టుకొని ఎవరైనా చూస్తారేమోనని భయపడుతూనే చిన్న ప్రార్థన చేసుకున్నారు. పరిస్థితులను బట్టి వారిలో ఎటువంటి అవిశ్వాసం కలగకుండేలా చేయమని విశ్వాసానికి కర్త దాని కొనసాగించేవాడైన యేసుప్రభుని వేడుకొన్నారు.

చివరికి కొండమీద పెళ్ళి ఘడియ రానే వచ్చింది. స్వప్న వణికిపోతోంది. కళ్ళల్లో నీళ్ళు ధారగా కారిపోతున్నాయి. బంధుమిత్రులందరూ ఎంతో అల్లారు ముద్దుగా పెంచిన తండ్రికి దూరం కావాల్సివస్తుండడాన్ని బట్టి ఆమె అలా విలపిస్తోందేమో అనుకున్నారు. ఇక పెళ్ళి పీటల మీదికి పోబోయే ముందు శ్రీధర్ ఎలాగోఒకలాగా సందుచేసుకొని ఒక చిన్న చీటి స్వప్న చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు. పరుగు పరుగునామె బాత్రూంలోకి వెళ్ళి ఆ చీటి తీసి చదివింది. స్వప్నా! భయపడకు. నమ్మిక మాత్రముంచు. ఈ విషయమంతా ప్రార్థిస్తే దేవుడు వుదయకాలంన నాకిచ్చిన రేమా వాక్కు యిదే.

**"భయపడకుడి. యెహోవా మీకు నేడు కలుగజేయు రక్షణను మీరు వూరక నిలుచుండి చూడుడి"** కాబట్టి "ధైర్యంగా వుండు" అని వ్రాసి వుందా చీటిలో. చివరికి ఆమెను పెళ్ళి పీటల మీద కూర్చోండపెట్టారు. పెళ్ళి కొడుకు already పెళ్ళి పీటల మీద వున్నాడు. స్వప్నకైతే ఒక్కసారి లేచి గట్టిగా దిక్కులు పిక్కటిళ్ళేలా 'నాకీ పెళ్ళి యిష్టం లేదు' అని గట్టిగా అరవాలని వుంది.

కానీ అంతలోనే ఒక అద్భుత సంఘటన జరిగిపోయింది. ఒక యువతి పోలీసులతో కూడా వచ్చి 'ఆగండి!' అని గట్టిగా అరిచింది. "వీడు నన్ను U.S. లో వివాహం చేసుకున్నాడు. ఇప్పుడిక్కడ ఇండియాలో ఇంకొకసారి వివాహం చేసుకుంటున్నాడు. 6 నెలల క్రితమే అనుమానం వచ్చి నిలదీస్తే ఇండియా కెళ్లే టికెట్స్ Cancel చేసుకొని 6 నెలలు నాతోనే వుండి పోయాడు నన్ను బురిడీ కొట్టించడానికి. ఎవరో చెబితే విని మళ్ళీ పెళ్లిచేసుకోబోతున్నావా ఇండియాలో? అని నిలదీస్తే లేదు లేదంటూ 6 నెలలు నాతోనే వున్నాడు. మళ్లీ ఇండియాకు బయల్దేరాడు. ఇప్పుడు తగుదునమ్మా అని రెండోపెళ్ళికి సిద్ధపడ్డాడు. online లో నా friend పెళ్ళి కార్డు సంపాదించి నాకు పంపడం వల్ల నేను సరైన సమయానికి Interpol కు Report చేసి సరైన సమయానికి ఇండియాకు రాగలిగాను" అంది వగరుస్తూ, you are under arrest అని పోలీసువారు పెండ్లి కుమారున్ని van లో ఎక్కించుకొని తీసుకొని వెళ్ళిపోయారు. భుజంగరావ్ గారికి నవనాడులు కృంగిపోయాయి. వచ్చిన బంధుమిత్రులు, విశేష అతిధుల ముందు ఆయన తల కొట్టేసినట్లయింది.

'శ్రీధర్' అంటూ బిగ్గరగా కేకవేశాడు భుజంగరావ్. 'సార్!' అంటూ శ్రీధర్ వెంటనే భుజంగరావ్ గారి దగ్గరకు పరిగెత్తుకెళ్లాడు. అతనికి heart attack వస్తుందేమో అని భయపడ్డాడు శ్రీధర్.

"ఇక సార్ అనకు నన్ను 'మామా' అని పిలువు. వెళ్ళి నాకూతురి మెడలో తాళి కట్టెయ్" అని అజ్ఞాపించాడు. అంతే శ్రీధర్ మామగారి ఆజ్ఞకు లోబడ్డాడు. స్వప్న తన భార్య అయి పోయింది. యిద్దరు కలిసి చేతులు చేతులు పట్టుకొని లేచి హల్లెలూయా, హల్లెలూయా అని బిగ్గరగా దేవుని స్తుతించడం ప్రారంభించారు. పరలోక భాషలు మాట్లాడం ప్రారంభించారు. అక్కడ పెళ్ళి మంత్రాలు చదివిన పురోహితులకు ఆ భాష ఎంతమాత్రం అర్థం కాలేదు.

★ ★ ★

మళ్ళీ శ్రీధర్, స్వప్నల వివాహం ఎల్లద్దాయ్ చర్చిలో జరిగింది. 'అద్భుతఘడియ' దైవజనులు అద్భుతమైన వివాహ సందేశాన్నిచ్చారు. స్వప్న, శ్రీధర్‌ల సంతోషానికి అంతేలేదు. 'తాను విదేశాల్లో వున్నప్పుడు ఎవరో friend బలవంతపెడితే బెన్నిహిన్ అనే దైవజనుడు జరిగించిన వొక మీటింగ్‌కు వెళ్ళానని తనకు రక్షణను గూర్చి యేసుక్రీస్తును గూర్చి పూర్తిగా బోధించి మతంలోనికి దించమని' భుజంగరావ్ కూతుర్ని, అల్లున్ని వేడుకున్నాడు.

'మతం కాదండి మామగారు, ఇదొక మార్గం! అన్ని మళ్ళీ వివరిస్తాను మీకు" అని సంతోషంగా చెప్పాడు శ్రీధర్.

సమాప్తం

**గమనిక : ఇటువంటి కథానికల మీరిష్టపడితే ముస్ముందుకు మేమింకా ప్రచురిస్తాం. మేము ఎవర్ని వుద్దేశించి ప్రత్యేకంగా వ్రాయనప్పటికి కొన్ని యిలాంటి సంఘటనలు ఎక్కడైనా జరిగితే జరిగివుండవచ్చు.**

**ముఖ్యగమనిక : ఈ పత్రికలోని వివిధ అంశాలను గూర్చి, గెటప్‌నుగూర్చి ఏ రీతిగా యివి మీ ఆత్మలకు, జీవితాలకు ప్రయోజనకరంగా వున్నాయో పాఠకులు వివరంగా వ్రాసి పంపినట్లైతే యోగ్యమైన ఉత్తరాలను ప్రచురించడానికి కూడా ప్రయత్నిస్తాం. - ఎడిటర్.**


## స్థానిక, జాతీయ, అంతర్జాతీయ వార్తలు

- ★ ఎట్టకేలకు అమెరికా అధ్యక్షుడు ఒబామా పార్లమెంటులో తనకిష్టమైన Health Reform Bill ను Pass చేయించుకోగల్గాడు.
- ★ ఎన్నికల్లో స్త్రీలకు 33% Reservation Bill ను రాజ్యసభ ఆమోదించింది. ఇక లోక్‌సభ ఆమోదించడమే మిగిలివుంది.
- ★ Minority Musliam లకు ఆంధ్రప్రదేశ్‌లో 4% Reservations కొన్ని పరిధులకు లోబడి ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- ★ పెళ్ళికి ముందే శారీరక సంబంధం కలిగి వుండటం, పెళ్ళి కాకుండనే స్త్రీ పురుషులు కలిసి సహజీవనం చేయడం చట్ట రీత్యా నేరం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- ★ ఫ్రాన్స్ దేశంలో బహిరంగ స్థలాల్లో బుర్కా ధరించడాన్ని ప్రభుత్వం నిషేదించబడమైంది.
- ★ అమెరికాలో పోలీస్ డిపార్ట్‌మెంటులో వున్న సిక్కు మతస్థులు తమ మత సంబంధమైన తలపాగా ధరించడానికి అనుమతించబడింది.



## బైబిల్ టీచర్

అంశం : **సైతానుని గూర్చి తెలుసుకొనవలసిన 13 ప్రాముఖ్యమైన అంశాలు**



కూర్పు : **డా॥ ఎమ్మెస్ ఎస్పీ**

**1. వాడు ఓడింపబడిన శత్రువు** ప్రభువు వానిని సిలువలో ఓడించాడు (కొలస్సై 2:13-15) **2. మనం సాతానుతంత్రాలు, కుతంత్రాలు** బాగుగా ఎరిగినవారమైయ్యుండాలి (II కొరింథి 2:11). **3. మనం ముందు దేవునికి సంపూర్ణంగా లోబడి,** వాక్యఖడ్గంతో వానినెదిరిస్తే వాడు పారిపోతాడు (యాకోబు 4:7). **4. మనం పోరాడేది మనుష్యులతో కాదు** వారిని ప్రేరేపిస్తున్న అంధకార సంబంధమైన దయ్యపు శక్తులతో పోరాడ్తున్నాం. (ఎఫెసి 6:12). **5. యేసునామమున దయ్యాలు** యేసుప్రభుని బిడ్డలకు లోబడ్తాయ్. అందునుబట్టేమనం సంతోషించి సంతృప్తి చెంద కూడదు. మన పేర్లు జీవగ్రంథంలో వుండటం ముఖ్యం (లూకా 10:17-20). **6. సమాధాన కర్తయైన దేవుడు** శీఘ్రముగా మన కాళ్లక్రింద సాతానును చితక ద్రొక్కేస్తాడు (రోమా 16:20). **7. దేవుని సజీవ వాక్య ఖడ్గం** (కీర్తన 149:9) కఠోరమైన ఉపవాస ప్రార్థనలు (మార్కు 9:20) మొండి దయ్యాలను వెళ్లగొట్టగలవు. **8. సాతానుకుండే సమయం** ప్రస్తుతం బహుకొద్ది అని తెలిసి వాడు బహు క్రోధముతో దేవుని ప్రజలపై విరుచుకొని పడ్తున్నాడు ఈ దిన కాలాల్లో. (ప్రకటన 12:12). **9. వాడు దేవుని యొద్దకు** వెళ్లగలిగే సౌకర్యముంది. అయితే దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోపు ఆపవాది పడద్రోయబడియున్నాడు (ప్రకటన 10:10). బి) సాతాను మెరుపు వలె ఆకాశము నుండి పడుట ప్రభువు ఆత్మలో ముందే చూచి ప్రకటించాడు (లూకా 10:18) **10. సాతాను తన మోసపు మాటల చేత** వ్యర్థమైన ఆలోచనలు కలిగించి మానవ హృదయాన్ని భ్రమపరచి లోకాశ, శరీరాశ, ధనాశ, జీవపు డంభమను లోకాయుధాల చేత వశపరచుకొనును (II యోహాను 2:16). **11. సాతాను వొకనిలోనికి జొరబడిన తర్వాత** వానిలో నుండి ఆ దయ్యాన్ని దైవజనులు ప్రభుని నామమున వెళ్లగొట్టినా వాడు యింకా గొప్ప బలముతో యితర దురాత్మలతో కలసి వానిమీద తిరిగి దాడిచేసి జొరబడటానికి ప్రయత్నిస్తాడు. వానిలో పరిశుద్ధాత్మ కాపుదల లేనట్లైతే, బహుసులువుగా వానిలోనికి జొరబడి ఆ దయ్యాలు స్థిరపడ్తాయ్ (మత్తయి 12:44-45). **12. సాతానుకు ఎంతమేరకు** అనుమతించియివ్వబడ్తుందో అంతవరకే శోధింపగలడు. వాని చేతిలోని బలమైన ఆయుధాలు Fear (భీతి లేక భయము) unbelief (అవిశ్వాసము) వీటినే ఎక్కువగా విశ్వాసులపై ప్రయోగిస్తాడు. దేవుని వాక్యము నందు సడలని విశ్వాసము, (దేవుని వాక్యమను ఆత్మఖడ్గం), ఆత్మ వలని ప్రతిసమయమందు ప్రతివిధమైన ప్రార్థనా విజ్ఞాపనలు (ఎఫెసి 6:17-18) దేవుడిచ్చే సర్వాంగ కవచం సాతానును నిరోధించి మన విశ్వాసాన్ని కాపాడ్తాయ్. **13. వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు** తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని (సాతానును) జయించి యున్నారు కాని మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కాదు (ప్రకటన 12:11).



## ఆదర్శదాంపత్యం

ఆదర్శ దాంపత్యంలో భార్యభర్తలు ఇరువురి జీవితంలో గొప్ప అంశాలను ఆస్వాదించి, ఆనందించడం మాత్రమే కాదు గానీ ఒకరి బలహీనతలు మరొకరు భరించాలి. అమెరికాలో ఒక స్త్రీ తన భర్త గురకపెడ్తూ తనకు నిద్రాభంగంకల్గిస్తున్నాడని కోర్టుకెక్కి విడాకులు సంపాదించుకొంది. వొక బ్రాహ్మణురాలు క్రీస్తు నంగీకరించి క్రైస్తవురాలిగా మారి ఒక క్రైస్తవున్ని వివాహం చేసుకొంది. మాంసాహార భోజనం వాసన చూస్తూనే ఆమెకు వాంతులయ్యేవి. అటువంటిది భర్త నిమిత్తం ప్రార్థించి ప్రార్థించి, ప్రార్థించి తానే మాంసాహార వంటకాలు చేయడం నేర్చుకొంది. ఒక భర్త అంధురాలైన తన భార్య నిమిత్తం, ఆమె ఆక్షేపిస్తే T.V. చూడడమే మానివేశాడు. అవును! మనం ఎవర్ని ప్రేమిస్తామో వారి నిమిత్తం ఏ త్యాగమైనా చేయడానికి సిద్ధంగా వుంటాం. అసలది త్యాగమని మనమనుకోం. ఇటువంటి పరస్పర బలహీనతలను భరించే వైఖరి ఆదర్శ క్రైస్తవ దాంపత్యానికి ఎంతైనా దోహదపడుతోంది. మనం వొకరి బలహీనతల నొకరం భరించే వారుగా వుండాలి (రోమా 15:1-3).

## హాస్యవల్లరి



శనివారం రాత్రి Second Show సినిమాకు వెళ్ళి వచ్చి ఆదివారం Church లో నిద్రలో జోగుతూ మధ్య మధ్య కళ్ళు తెరచి పాస్టర్ గార్ని చూస్తూ ఆయన బోధ వింటున్నట్లు నటించసాగాడు జోగయ్య. పాస్టర్‌గారు యేసు ప్రభువు తన్నుతాను తగ్గించుకొనెను అన్న మాట మీద సందేశమిస్తున్నాడు. ఆయన సందేశంలో చాలాసార్లు తన్నుతాను, తన్నుతాను అనేమాట వినబడటాన్ని బట్టి జోగారావ్ వులిక్కిపడి లేచి "ఏంటండి పాస్టరుగారు! నేను Second Show సినిమాకు వెళ్ళినంత మాత్రాన Church లో బహిరంగంగా నన్ను 'తంతాను, తంతాను' అని అనడం ఏమి బాగాలేదండి" అని ఆక్షేపించాడు.